ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 20 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 340 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రేవంత్ రెడ్డిపై కేసును కొట్టేసిన హైకోర్టు



# అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం













**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**

తెలంగాణ అసెంబ్లీలో ఈ రోజు(బుధవారం) రాష్ట్ర బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చామని ఈ సందర్భంగా భట్టి తెలిపారు. తమని నమ్మి అధికారం కట్టబెట్టిన ప్రజల సంక్షేమమే తమకు ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే ప్రజా పాలన కొనసాగిస్తామన్నారు. దేశానికి తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారం. కొంతమంది అబద్ధాలతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అబద్ధాలను తిప్పికొడుతూ.. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉందని భట్టి వెల్లడించారు. అయితే ఈ బడ్జెట్‌లో ఆధునిక వ్యవసాయ విధానాలను ప్రోత్సహించేలా కేటాయింపులు, మెడికల్ కాలేజీల నిర్మాణానికి భారీగా కేటాయింపులు ఉన్నాయి. అలాగే మూసీ ప్రాజెక్ట్ కోసం కూడా నిధులు కేటాయించారు. సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా కేటాయింపులు ఉండనున్నాయి.

విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తూనే.. వ్యవసాయం, ఆరు గ్యారంటీలు, ట్రిపులార్, ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణతో పాటు మూసీ పునరుజ్జీవానికి అవసరమైన నిధులు ఈ బడ్జెట్‌లో కేటాయించనున్నట్లు తెలుస్తోంది. మరీ ముఖ్యంగా ఆరు గ్యారంటీల అమలులో భాగంగా మిగిలిపోయిన పథకాలను పట్టాలెక్కించాలని భావిస్తోంది ప్రభుత్వం. అందులోభాగంగానే%ొ% బడ్జెట్ ను రూపొందించినట్లు తెలుస్తోంది. అయితే బడ్జెట్ ప్రసంగానికి ముందు

# హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం..

**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**

హైడ్రాపై హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్రమంగా నిర్మించిన పేదల ఇళ్లనే కాకుండా%ొ% పెద్దల ఇళ్ల నిర్మాణాలను కూడా కూల్చివేయాలని హైకోర్టు ఆదేశించింది. ఆక్రమణలకు పాల్పడిన బడాబాబుల భవనాలను కూల్చివేసినప్పుడే భూములకు రక్షణ లభిస్తుందని హైకోర్టు వ్యాఖ్యానించింది. హైదరాబాద్



# సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా బడ్జెట్

## రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**

సంక్షేమం అభివృద్ధి రెండు కళు ్లలా రాష్ట్ర బడ్జెట్ ఉందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా బడ్జెట్ ఉందన్నారు. ఇది సామాన్యుల బడ్జెట్ అని, అన్ని రంగాలకు అన్ని వర్గాలకు మేలు చేసేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. తెలంగాణ 2025-26 రాష్ట్ర బడ్జెట్ అన్నివర్గాల సమున్నతికి అద్దం పట్టేవిధంగా ఉందని, విద్య, వైద్యం, ఉపాధి, పారిశ్రామిక, మహిళా, రైతుల విభాగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రభుత్వం కేటాయించిన నిధులు రానున్న కాలంలో ఉత్తమ ఫలితాలను ఇవ్వనున్నాయి.



# తెలంగాణలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ సెంటర్.. !



# మీ జాతికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతున్నాం.

**సీఎం రేవంత్**

**ఎస్సీ వర్గీకరణ తొలి అడుగు**

**ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం మనదే**

**విశ్వవిద్యాలయాల్లో వీసీలుగా అవకాశం ఇచ్చాం**

**రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎస్సీ నేతలు**

**హైదరాబాద్, మార్చి 19 (అక్షరం న్యూస్)**

: ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో నేడు అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఎస్సీ సంఘాల



# అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

ప్రజాభవన్‌లోని నల్లపోచమ్మ ఆలయానికి వెళ్లారు డిప్యూటీ సీఎం భట్టి దంపతులు. 2025-26 వార్షిక బడ్జెట్ ప్రతులకు పూజలు చేశారు. ఆ పూజల అనంతరం ప్రజాభవన్ నుంచి అసెంబ్లీకి వచ్చారు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న భట్టి విక్రమార్క ముందుగా సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. మండలిలో మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు.

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.3 లక్షల కోట్లు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడించారు. మరి ఈ బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించారో చూద్దాం..

ఏ రంగానికి ఎంత బడ్జెట్?
రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు
జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు
20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంపు
ఎకరానికి రైతుభరోసా రూ.12వేలు
రైతు భరోసా: రూ. 18,000 కోట్లు.
వ్యవసాయ రంగానికి : రూ.24,439 కోట్లు
రైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రూ.12వేలు
సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం
ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీలు
త్వరలో 14,236 అంగన్‌వాడీ పోస్టుల భర్తీ
గృహజ్యోతి పథకంతో 50 లక్షల కుటుంబాలకు లబ్ధి
రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
నియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణం
%===% ఆనుకుని హైదరాబాద్ నాలుగువైపుల శాటిలైట్ టౌన్‌షిప్‌లు
రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం
25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ
క్రీడలు రూ.465 కోట్లు
అడవులు %-% పర్యావరణం రూ.1023 కోట్లు
దేవాదాయ శాఖ రూ.190 కోట్లు
హోంశాఖ రూ.10,188 కోట్లు
చేనేత రూ.371 కోట్లు
మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు
పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు
విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు
వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు
మున్సిపల్ %-% పట్టణాభివృద్ధి 17,677 కోట్లు
నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లు
రోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లు
పర్యాటక శాఖ రూ.775 కోట్లు
ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు
ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు
బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ. 31605 కోట్లు
మహిళా శిశుసంక్షేమం రూ.2862 కోట్లు
పశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లు
పౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లు
విద్యాశాఖ రూ.23,108 కోట్లు

# మీ జాతికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతున్నాం.

నాయకులు ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2నిమిషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు.

పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తరతరాలుగా ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ జరగలేదని గుర్తు చేశారు.

ఎన్నటికైనా ఎస్సీ సమాజం తమ ప్రభుత్వాన్ని గుర్తు పెట్టుకోవాలనే ఈ జాతికి న్యాయం చేశానన్నారు. ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేస్తామని భరోసానిచ్చారు. ఎన్నో ఏళ్ల చిక్కుముడికి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పరిష్కారం చూపించామంటూ ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికీ సీఎంగా మీ వాడే ఉన్నాడని భావించాలని, ఎస్సీ కులాల సంక్షేమం, అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి మరింత ధైర్యం చెప్పారు.

రాహుల్ ను, కేబినెట్ ను అభినందించండి..

"నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని%"% కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్నా అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహా కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు.. పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీంకోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారు.

మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీంకోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ ను పెట్టి పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే%"% కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం. బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళ్ల నాతో జాతి నడుస్తుంది.. పాలం కాదా మీకు.. మాకే కదా సంబంధం.. మార్పిపోతామా.. ఓయూకి వీసీ ఇచ్చినా.. బాసర బాలికేకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగ ను వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా వాళ్లను పక్కన పెట్టి కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం%"% అని రేవంత్ పేర్కొన్నారు.

# తెలంగాణలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ సెంటర్.. !

అమెరికా మల్టీ నేషనల్ సంస్థ మెక్‌డొనాల్డ్స్ తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ ఇండియా గ్లోబల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఇండియా ఆఫీసును 2,000 మంది ఉద్యోగులతో ప్రారంభించనుంది.

కాగా, హైదరాబాద్‌లో గ్లోబల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి మెక్‌డొనాల్డ్స్ ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ ని తమ రాష్ట్రంలో స్థాపించడానికి పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న తరుణంలో, మెక్‌డొనాల్డ్స్ తన పెట్టుబడులకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోవడం పట్ల తాను గర్వపడుతున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం అసెంబ్లీ ఛాంబర్‌లో మెక్‌డొనాల్డ్స్ చైర్మన్ మరియు %జూలా% క్రిస్ కెంప్‌జెన్స్కీ, కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. గ్లోబల్ సెంటర్ స్థాపనకు ప్రభుత్వం తరఫున పూర్తి మద్దతు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, మెక్‌డొనాల్డ్స్ తన ప్రపంచ కార్యాలయాన్ని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో పెట్టుబడి ఒప్పందంపై సంతకం చేసింది.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. మెక్‌డొనాల్డ్స్ ప్రతినిధుల బృందంలో సీఈవో తో పాటు గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై అండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండియా హెడ్ దేశాంత కైలా చర్చల్లో ఉన్నారు.

## ఇది రైతు పక్షపాత ప్రభుత్వం

### సంక్షేమానికి అధిక నిధులు - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్షపాతి అని మరోసారి రుజువు అయిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రైతాంగం అభివృద్ధి ప్రజా సంక్షేమాన్ని సమపాళ్లలో రంగరించి రూపొందించిన బడ్జెట్ ఇదని ఆయన అభివర్ణించారు.బుధవారం రాష్ట్ర శాసనసభలో ఆర్థిక,విద్యుత్ శాఖామంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను మంత్రి స్వాగతించారు . బడ్జెట్ ప్రసంగం పై ఆయన ఒక ప్రకటనలో స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ సాధికారత, ఆహార భద్రత,స్థిరమైన అభివృద్ధి లతో పాటు నీటిపారుదల, పౌర సరఫరాలు పటిష్టపరంతంగా మార్చేందుకు ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తుంది చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి రైతాంగంపై మక్కువ ఎక్కువ అని చెప్పడానికి నీటి పారుదల రంగానికి 23 వేల 373 కోట్ల కేటాయింపు నిదర్శనమన్నారు.

నల్గొండ జిల్లాలో లక్ష ఎకరాలకు నీరందించేందుకు గాను ఉదయ సముద్రం నుండి బ్రాహ్మణ వెళ్లెంల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులను పూర్తి చేయడంతో పాటు నల్లగొండ, యాదాద్రి భోనగిరి జిల్లాలోని 107 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు ఫ్లోరోసిస్ రహిత త్రాగు నీరు అందించే ప్రాజెక్టు పూర్తికి కృషి చేస్తామన్నారు. అంతే గాకుండా మూసీ ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలోని బునాదిగాని కాలువ పునరుద్ధరణ కోసం 266.65 కోట్లు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ తద్వారా యాదాద్రి జిల్లాలో పంటలు సస్యశ్యామలంగా మారనున్నాయన్నారు


కృష్ణా గోదావరి నదుల నీటి వాటాను తెలంగాణకు సాధించేందుకు గాను ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూనే బి.ఆర్.ఎస్ పాలనలో జరిగిన అక్రమ కేటాయింపులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూనే బ్రజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ముందు రాష్ట్ర హక్కులను బలంగా వాదించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు . ప్రధానంగా ఉభయ తెలుగు రాష్ట్రాలు నీటి వనరుల వినియోగాన్ని గుర్తించేందుకు వీలుగా టెలిమెట్రి పరికరాలను అమర్చడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూనే దీని ద్వారా నీటి కేటాయింపులలో పారదర్శకంగా ఉండొచ్చన్నారు. నీటిపారుదల రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి రైతాంగానికి వెన్ను దన్నుగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం అదే సమయంలో సంక్షేమ రంగానికి సైతం బడ్జెట్ కేటాయింపులలో సముచిత స్థానం వేసి ప్రజల సంక్షేమం పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటుకుందన్నారు.

అందులో ముఖ్యంగా పేద ప్రజలకు నేరుగా కనెక్టివిటీ ఉన్న పౌర సరఫరా శాఖకు ఏకంగా 5,734 కోట్లు కేటాయించడం మహాదానందంగా ఉందన్నారు.తద్వారా లక్షలాది కుటుంబాలకు ఆహార భద్రత కల్పించినట్లైందన్నారు . అంతే గాకుండా ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా గృహజ్యోతి పథకంలో 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరాకు 1,775.15 కోట్లు కేటాయింపు ప్రభుత్వ దార్శనికతకు నిదర్శనమన్నారు.

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పెట్టుకున్న పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణాలకు 22,500 కేటాయించిన ప్రభుత్వం పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న మక్కువను చాటుకుందన్నారు. అభయహస్తం పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్ ప్రయాణం, మహాలక్ష్మి పథకం కింద 500 కే గ్యాస్ సిలిండర్ లతో పాటు కొత్తగా తెల్ల రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు ఆర్థికంగా బలహీన వర్గాల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు

అన్నిటికీ మించి సన్నాల ప్రోత్సాహానికి గాను ప్రభుత్వం ప్రకటించిన 500 బోనస్ అద్భుతమైన ఫలితాలు నమోదు చేసిందన్నారు.బోనస్ ప్రకటనతో సన్నాల సాగు 25 లక్షల నుండి 40 లక్షలకు చేరుకోవడం రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ఘనత గా ఆయన అభివర్ణించారు . రైతుభరోసా పథకం క్రింద రైతాంగానికి ప్రతి సంవత్సరం ఎకరానికి 12,000 అందించేందుకు గాను బడ్జెట్ లో 18,000 కోట్లు కేటాయించడాన్ని ఆయన స్వాగతిస్తూ తద్వారా రైతాంగం ఆర్థిక స్థిరత్వం సాధించడంతో పాటు ధాన్యం దిగుబడి పెరిగేందుకు దోహదపడుతుందన్నారు.

సామాజిక న్యాయానికి సహజంగానే కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు అనుగుణంగా బడ్జెట్ లో కేటాయింపులు ఉండడాన్ని ఆయన బలంగా సమర్థించారు.దళిత సంక్షేమానికి 40,232 కోట్లు,గిరిజన సంక్షేమానికి 17,169 కోట్లు,బి. సి సంక్షేమానికి 11,405 కోట్లు,గ్రామీణాభివృద్ధికి 31,605 కోట్లు,ప్రజా ఆరోగ్యానికి12,393 కోట్లు,మైనారిటీ సంక్షేమానికి 3,591 కోట్లు కేటాయించిన ప్రభుత్వం మొత్తంగా 3.04 లక్షల కోట్లతో ప్రవేశ పెట్టిన విజనరీ రోడ్ మ్యాప్ గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు.



# సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా బడ్జెట్

ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా%"%
%వేదికల్లో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలలో ప్రధానమైన ఆరు గ్యారంటీలకు నిధులు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో నిధుల రూపు కల్పించి చేతల ప్రభుత్వమని నిరూపించుకోవడం ప్రశంసనీయమన్నారు. అభివృద్ధి పథకాలను ప్రజా సంక్షేమాన్ని సమతూకంగా పాటిస్తూ దాదాపు మూడు లక్షల కోట్లకు పైగా బడ్జెట్‌గా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం సఫలమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దళిత , బడుగు బలహీన వర్గాల ఆర్థిక పురోగతికి మార్గదర్శనం చేసే ఈ బడ్జెట్‌ను శాసనసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టి సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టారన్నారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు కాంగ్రెస్ నిబద్ధతను ప్రస్ఫుటిస్తుంది. ఈ తెలంగాణ బడ్జెట్ ప్రస్తుత, భవిష్యత్ తరాల ప్రగతికి ఉజ్వల బాట వేస్తుందని అన్నారు.

## రేవంత్ రెడ్డిపై కేసును కొట్టేసిన హైకోర్టు

జన్వాడలో డ్రోన్ ఎగురవేత
2020లో రేవంత్ పై కేసు నమోదు
అప్పట్లోనే రేవంత్ రెడ్డి అరెస్ట్
ఆ తర్వాత కేసు కొట్టివేయాలంటూ పిటిషన్
ఫామ్ హౌజ్ నిషిద్ధ ప్రదేశం కాదంటూ వాదన
ఏకీభవించిన న్యాయ స్థానం

హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై గతంలో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది. జన్వాడలో డ్రోన్ ఎగురవేసిన ఘటనకు సంబంధించి 2020మార్చిలో నార్సింగి పీఎస్ లో ఆయనపై కేసు నమోదైంది. దీంతో రేవంత్ రెడ్డిని అప్పట్లో నార్సింగి పోలీసులు రిమాండ్ కు తరలించారు. ఈక్రమంలో ఎఫ్ఐఆర్ ను క్వాష్ చేయాలని ఆయన తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనల సందర్భంగా జన్వాడ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని రేవంత్ రెడ్డి తరపు న్యాయవాది పేర్కొన్నారు. తప్పుడు సెక్షన్లు నమోదు చేశారని చెప్పారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు రేవంత్ పై నమోదైన కేసును కొట్టివేసింది.

## హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం..

పాత బస్తీ మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ జారీ చేసిన నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో ఇళ్ల యజమానుల పిటిషన్లు దాఖలు చేశారు.ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించట్లేదని హైడ్రాను నిలదీసింది.చెరువుల పరిరక్షణ మంచి విషయమైనా చట్టం దృష్టిలో అందరూ సమానమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. మీరాలంలో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే చర్యలు తీసుకోవాలని హైకోర్టు కోరింది.

## 'ఫోన్‌పే' తరహాలో 'గ్రామ్‌పే'.. ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు..




హైదరాబాద్ : డిజిటల్ ఆర్థిక సమగ్రతను మరింత విస్తరించే దిశగా, తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్స్ %"% కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ %"% కామర్స్, శాసన వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్ బాబు గ్రామ్‌పే ను అధికారికంగా ప్రారంభించారు. సెమీ-అర్బన్, గ్రామీణ భారతదేశంలోని లక్షలాది మందికి ఆర్థిక సేవలను అందించడానికి వియోనా ఫిన్‌టెక్ గ్రామ్ పేను అభివృద్ధి చేసింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. డిజిటల్ ఆర్థిక వ్యవస్థను విస్తరించేందుకు సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. "గ్రామ్‌పే భారతదేశ డిజిటల్, ఆర్థిక సమగ్ర లక్ష్యానికి దారితీసే విప్లవాత్మక ఆవిష్కరణ. డిజిటల్ చెల్లింపులు, గ్రామీణ వాణిజ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా, గ్రామీణ ప్రజలకు ఆర్థిక సేవలు చేరువ కావడం మాత్రమే కాకుండా, అవి వారికి హక్కుగా మారతాయి," అని ఆయన అన్నారు.

## చనిపోయిన వారి పేర్లతో రుణాలు.. రూ.1.39 కోట్లు స్వాహా

మంచిర్యాల టౌన్,: జిల్లా కేంద్రంలో కొత్త మోసం వెలుగులోకి వచ్చింది. ఓ ఫైనాన్స్ కంపెనీ బ్రాంచ్ మేనేజర్ చనిపోయిన వ్యక్తుల పేర్లపై రుణాలు తీసుకుని రూ.1.39 కోట్లు కాజేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%మరణించిన వ్యక్తుల పేర్లపై రూ.1.39 కోట్ల రుణాలు మంజూరు చేసి, చోళ మండల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ చల్లా ప్రవీణ్ రెడ్డి%"% ఆ డబ్బును తన స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నాడని ఏసీపీ ఆర్.ప్రకాష్ తెలిపారు.నిందితుడు ప్రవీణ్ రెడ్డితో పాటు కరీంనగర్ ఏరియాలో ఏసీఎంగా పనిచేసే బిట్టిటి అశోక్ రెడ్డిలు పథకం ప్రకారం%"% కత్తెరశాల, కిష్టంపేట గ్రామానికి చెందిన, చనిపోయిన చేతేళ్ల సమ్మయ్య పేరు మీద రూ.25,90,000, చల్ల రామయ్య పేరు మీద రూ.20,00,000, చేతేళ్ల చిన్న అక్కయ్య పేరు మీద రూ.20,00,000, దోమల సారమ్మ పేరు మీద రూ.24,00,000, చల్ల రవీందర్ పేరు మీద రూ.25,00,000, బొజ్జ మల్లయ్య పేరు మీద రూ.25,00,000, మొత్తం రూ.1,39,90,000 లోన్లు మంజూరు చేయించారు. ఆ డబ్బులను బ్యాంకు నుండి డ్రా చేసి తమ సొంతానికి వాడుకున్నారని తెలిపారు.

అయితే, నెలవారీ బకాయిల చెల్లింపులు జరగకపోవడంతో విషయం బయటకు వచ్చిందని, ఈ విషయం తెలుసుకున్న సదరు సంస్థ నిర్వాహకులు ఫిర్యాదు చేయగా దర్యాప్తు నిర్వహించి ప్రవీణ్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరికి సహకరించిన మిగతా వారిని కూడా విచారణ అనంతరం అరెస్ట్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ ప్రమోద్ రావు, ఎస్సై కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 5 వేల మంది యువకులకు రాజీవ్ యువ వికాస పథకం అమలు..**

**పాలేరు నియోజకవర్గంలోని ప్రతి మసీదుకు పండుగ లోపు లక్ష రూపాయలను మంజూరు చేస్తాం..**

**షాదీఖానా ఏర్పాటుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలి..**

**ఏదులాపురం మున్సిపాలిటీ టిసివి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇఫ్తార్ పార్టీ లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)**

మైనారిటీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, ఏదులాపురం మున్సిపాలిటీ టిసివి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇఫ్తార్ పార్టీ లో, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని అన్నారు. మైనారిటీ సోదరుల కోరికలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు

దేశంలో ప్రజలందరూ సమానంగా ఉండాలని తమ ప్రభుత్వం, పార్టీ ఉద్దేశ్యమని తెలిపారు. యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా మరో అద్భుతమైన పథకాన్ని రూపొందించడం జరిగిందని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 50 వేల నుంచి 5 లక్షల రూపాయల వరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 5 వేల మందికి తగ్గకుండా ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. పేద ముస్లిం మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సోదరులకు ఈ పథకం వర్తింపజేస్తామని అన్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు అర్హులను ఎంపిక చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న అన్ని మసీదులో త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం ఏర్పాట్లు చేసే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని, ప్రతి మసీదుకు లక్ష రూపాయల చొప్పున పండుగ లోపు నిధులు విడుదల చేస్తామని మంత్రి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మైనారిటీ సోదరులకు ఉపయోగపడే విధంగా షాదీఖానా నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. పాలేరు నియోజక వర్గంలో ఖబరస్తాన్ ఇబ్బందులను రాబోయే కొన్ని రోజులలో తీర్చడం జరుగుతుందని అన్నారు.

కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లోని మసీదులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈద్ గా అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని అన్నారు. గత సెప్టెంబర్ మాసంలో వచ్చిన భారీ వరదల సమయంలో మైనారిటీ సోదరుడు సుభాని ధైర్యంతో అనేక మంది ప్రాణాలు కాపాడారని, రంజాన్ పండుగ సందర్భంగా సంబంధిత సోదరునికి ఇందిరమ్మ ఇండ్ల కాలనీలో ఒక ఇంటిని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హిందూ, ముస్లింలు గంగా జమున తహజిబ్ లాగా ఎల్లప్పుడూ కలిసి ఉండాలని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రతి మసీదులో విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, పోలీస్ భద్రత వంటి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి భేదాలు లేకుండా ప్రజలంతా కలిసి, మెలిసి ఉంటారని, భవిష్యత్తులో కూడా సోదర భావంతో అందరం కలిసి జీవించాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడివో కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో పారిశుధ్యం, హౌస్ కీపింగ్ సేవలకు టెండర్ల ఆహ్వానం.

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఆసక్తి గలవారు మార్చి 27 లోపుటెండర్ దాఖలు చేయాలి..**

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి19 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో పారిశుధ్యం, హౌస్ కీపింగ్ సేవలు అందించేందుకు ఆసక్తి గలవారు టెండర్లు దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ పరిసరాలను, అన్ని కార్యాలయ గదులను పరిశుభ్రంగా ఉంచుకోవడం, టాయిలెట్లు, కారిడార్, గార్డెన్ ఏరియా, వాష్ రూముల నిర్వహణ కోసం హౌస్ కీపింగ్ సంస్థల నుంచి టెండర్లు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి గలవారు మార్చి 27 సాయంత్రం 5.00 గంటల లోపు టెండర్లు దాఖలు చేయాలని అన్నారు. మార్చ్ 28న మధ్యాహ్నం మూడు గంటలకు టెండర్లు ఓపెన్ చేయడం జరుగుతుందని, ప్రతి టెండర్ ఫారం 10 వేల రూపాయలకు లభిస్తుందని, టెండర్ తో పాటు జిల్లా కలెక్టర్ పేరు మీద డిడి లేదా బ్యాంకర్ చెక్కు రూపంలో మూడు లక్షల మూడు వందల రూపాయలను తీయాలని, ఇతర వివరాలకు కలెక్టరేట్ పరిపాలన అధికారిని 9849906076 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆందోళన, భయం వీడి పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**చదువుతో పాటు ప్రతి రోజు తగిన సమయం నిద్రపోతూ, నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులు స్వీకరించాలి..**

**ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు కృషి చేయాలి..**

**తనికెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)



కొణిజర్ల: ఆందోళన చెందకుండ, భయం వీడి 10వ తరగతి పరీక్షలు విద్యార్థులు ప్రశాంతంగా రాయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కొణిజర్ల మండలం తనికెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. 10వ తరగతి పరీక్షలను సులువుగా రాసేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులంతా ప్రణాళిక ప్రకారం సిద్ధమవ్వాలని, ఎటువంటి భయం, ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. పరీక్షలు అంటే భయం ఉండవద్దని, మనం ఆందోళన చెందితే పరీక్ష హాల్ లో చదివింది కూడా మర్చిపోతామని అన్నారు. మనం ప్రశాంతంగా ఉంటే పరీక్షలను బాగా రాసే అవకాశం ఉంటుందని, చదువుతో పాటు విద్యార్థులు ప్రతి రోజూ నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని, తగినంత సమయం నిద్రపోవాలని, మన శరీరానికి అవసరమైన విశ్రాంతి అందిస్తే పరీక్ష హాల్ లో బాగా ఉత్సాహంగా పరీక్ష వ్రాయ గలుగుతామని అన్నారు. మనం సంవత్సరం పాటు చదివిన చదువు పరీక్షలో వచ్చే ఫలితాలపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు జాగ్రత్త వహించాలని సూచించారు. 10వ తరగతి తర్వాత మనం నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం ఉన్నత చదువులు చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మనం ఎదిగిన తర్వాత మరో 10 మందికి సహాయం చేయాలని, ఇతరుల ఎదుగుదలకు మనవంతు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం అదే పాఠశాలలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ తరగతి నిర్వహణ, విద్యార్థులు ఇంగ్లీషు మాట్లాడుతూ గ్రూప్ గా ప్రదర్శించిన ప్రదర్శలను తరగతి గదిలో పిల్లల మధ్యలో కూర్చొని కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్ల భాషలో కమ్యూనికేట్ చేయాల్సి వస్తుందని, ఆంగ్ల భాషపై మనకు పట్టు ఉంటే మన టాలెంట్, జ్ఞానాన్ని ఇతరులకు చెప్పేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడే విధంగా తయారు చేయాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ కార్యక్రమం రూపొందించామని అన్నారు. గత 4 నెలల కాలంలో విద్యార్థులలో మంచి పురోగతి సాధించడం జరిగిందని అన్నారు. మనల్ని చూసి మరో 100 మంది ముందుకు వచ్చి చదువుకోవాలని ఆ స్థాయికి మనం ఎదగాలని అన్నారు.

ఒక్క రోజులోనే ఏది సాధ్యం కాదని, రెగ్యులర్ గా చదివితే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. మనకు ఆంగ్లం ఒక రోజులోనే రాదని, భయం, మొహమాటం లేకుండా ఇతరులతో మాట్లాడటం ప్రారంభించాలని, తప్పులను సరి చేసుకుంటూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ కొంత సమయం ఆంగ్ల భాష నేర్చుకోవడానికి కేటాయించాలని కలెక్టర్ అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు అవకాశాలు కల్పించాలని అన్నారు. అమ్మాయిలు ఉన్నత చదువులు చదవాలని, ఎట్టి పరిస్థితుల్లో చదువు మధ్యలో ఆపేయవద్దని అన్నారు. అనంతరం తనికెళ్ళ గ్రామ సెంటర్ ప్రధాన రహదారి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ అమలు

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)**

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్షా కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 %దీచీూ% యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 97 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని పోలీస్ కమిషనర్ సూచించారు.

అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని అన్నారు. పరీక్షల సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.



ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్న ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 19(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం కొలనూరు గ్రామంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన నాయకులు తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీరణకు చట్టబద్ధత మరియు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజలతో కలిసి హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఆమోదించుకున్నామన్నారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా కులగణన జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్, చేవెళ్ల డిక్లరేషన్ను ప్రకటించి ఇప్పుడు ఆమోదం పట్ల హర్షం వ్యక్తం చేశారుఈ రెండు తీర్మానాలు సామాజిక విప్లవానికి పునాదులు పడ్డాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు ఎంత సంతోషపడ్డమో ఇప్పుడు అంత సంతోషంగా ఉందన్నారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు , పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు , ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలని , అని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారుస్థానిక నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి సంబరాలు జరుపుకున్నారుఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ సామ ఢిల్లీశంకర్, కుంచం మల్లయ్య , పల్లపు



కొమురయ్య,పాకాల కరుణాకర్ ,కోమల్ల సూదన్, సామ మోహన్ కుమార్, బండారి చంద్రయ్య,అట్టపల్లి మధు ,జంగం కొమరయ్య,మర్రి మల్లయ్య, చీదుల రాజయ్య, పోతర్ల మైసయ్య, మ్యాకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు...

# యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన రాష్ట్ర బడ్జెట్

**రూ.3.3 లక్షల కోట్లతో తెలంగాణ భారీ బడ్జెట్**

**తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 19 (అక్షరంన్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వారి నేతృత్వంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి బుధవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తగిన మేరకు కేటాయింపులు చేయడం హర్షణీయం. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబిస్తుందని భావిస్తున్న. ఒక వైపు అభివృద్ధి... మరోవైపు సంక్షేమాన్ని సముతుల్యత చేస్తూ... రాష్ట్ర బడ్జెట్ దిశానిర్ధేశం చేసేలా ఉంది. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని... ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ... మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉంది. యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రశంసానీయం. సవాళ్ళపై స్వారీ చేస్తూనే... రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుంది.

అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క కి. రేవంత్ రెడ్డి కి. తుమ్మల నాగేశ్వరావు కి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి.మట్టా రాగమయి దయానంద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు
తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు
వారాలా అజయ్ తెలియజేశారు.



# రైతు సంక్షేమమే పాల్వంచ సొసైటీ పాలకవర్గం లక్ష్యం..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)**

రైతులకు చేదోడువాదోడుగా వుంటూ, వారి సంక్షేమమే లక్ష్యంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం కృషి చేస్తున్నదని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు రుణాల పంపిణి, సబ్సిడీపై విత్తనాల పంపిణి, ఎంఆర్పి ధరలకే ఎరువుల పంపిణి, ప్రభుత్వ మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు వంటి కార్యక్రమాలు చేపడుతున్నదని, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధుసూధనరావు, భూక్యా కిషన్, నిమ్మల సువర్ణ, సిఈఓ జి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# బాలల సదనం ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**బాలల సదనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్ది పిల్లలకు సొంత ఇంట్లో ఉన్నామనే అనుభూతి కలగాలి.....**

**మరమ్మత్తు పనులు, అదనపు సౌకర్యాలను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి..**

**బాలల సదనం ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆధునీకరణ పనులపై అధికారులకు దిశానిర్ధేశం చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)**

మన పిల్లలకు స్వంత ఇంటిని ఆధునీకరణ చేస్తున్నామనే మంచి మనస్సుతో అధికారులు నాణ్యతతో పనులు పూర్తి చేసి బాలల సదనం సుందరీకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్, నగరంలోని బాల సదనం భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాల సదనంలో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులు, పిల్లలకు ఆహ్లాదం కోసం కల్పించాల్సిన ఆట పరికరాలు, గ్రీనరీ, వాల్ పెయింట్, అదనపు వసతుల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి బాలల సదనంలోని స్థలంలో ఉన్న పగిలిన బండలను తొలగించి భూమి చదును చేయాలని, అక్కడ పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా ఉయ్యాల, జారుడు బండ, సీసా గేమ్స్, షటిల్ కోర్ట్ వంటి వివిధ ఆటలు అడుకునే సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ మంచి ప్లే ఏరియా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బాలల సదనంలో మొక్కలను నాటి గ్రీనరీ పెంపొందించాలని, ఉన్న పెద్ద చెట్లను అలాగే వుంచి వాటితో మంచి నీడ ఉన్నందున చిన్న, చిన్న ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పిల్లల బట్టలను ఆర వేసేందుకు లెటెస్ట్ యాంగర్స్ లైన్, ఓపెన్ సిమెంట్ బల్లలను నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. బాల సదనం భవనంలో అవసరమైన మరమత్తు పనులు చేపట్టాలని, మొదటి అంతస్తు మెట్లకు ఇరువైపులా పటిష్టమైన రైడింగ్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. భవనం రూమ్ లలో గోడలపై ఆకర్షణీయమైన వాల్ పెయింటింగ్స్, పిల్లలకు సంతోషం కలిగించే బొమ్మలతో చిత్రాలు ఉండే విధంగా రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్, రఘునాధంపాలెంలో నూతనంగా నిర్మించే బాలల రక్షణ భవనం, ఓల్డ్ ఏజ్ హెూం భవనాలకు అనువైన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ కార్యక్రమాలల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు వందన, రఘునాధపాలెం మండల తహసీల్దార్ జి. విలసన్స్, బాల సదనం సూపరింటెండెంట్ వరలక్ష్మి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# రైతు సోదరులకు శుభదినం -వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి

**ఓదెల/ పెద్దపల్లి మార్చ్ 19(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ గ్రామంగా ప్రకటించిందని ఇది ప్రతి రైతుకు మంచి శుభదినము అని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి అన్నారు ఈ

ఈ సందర్భంగా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో రైతు వేదికలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతు గుర్తింపు కార్డు" ల జారీ కార్యక్రమం లో భాగంగా మండలం లో కొలనూరు రెవెన్యూ గ్రామం పైలెట్ గ్రామం గా ఎంపిక కావడం జరిగిందని రాష్ట్రం లో 5 గ్రామాలు పైలెట్ గ్రామాలు గా ఎంపిక కావడం జరిగింది. అందులో ఓదెల మండలం కోలనూర్ రెవెన్యూ గ్రామం ఎంపిక కావడం జరిగింది. ఇందులో భాగంగా , కోలనూర్ రైతు వేదిక లో రైతు అవగాహన పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు అదేవిధంగా ప్రతి రైతు కి ఆధార్ కార్డు తరహాలో " రైతు గుర్తింపు కార్డు" జారీ కి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారు. ఈ కార్డు ద్వారా రైతు కి సంబంధించి పూర్తి వివరాలు కార్డు పోర్టల్ లో నమోదు చేయడం ద్వారా 24 గం.లో రైతు గుర్తింపు కార్డు జారీ కావడం జరుగుతుంది అన్నారు. భవిష్యత్ లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు రైతు గుర్తింపు కార్డు అవసరం అవుతాయి అని అన్నారు. రాష్ట్రం లో 5 గ్రామాలకు గానూ కోలనూర్ గ్రామం ఎంపిక కావడం అభినందనీయం అని అన్నారు. కొలనూర్ రెవెన్యూ గ్రామ రైతు సోదరులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి నీ సంప్రదించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ , వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ , రైతులు పాల్గొన్నారు.



# పాల్వంచ సొసైటీ గోడౌన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి..

## రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)

పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ వివిధ గోడౌన్ ల నిర్మాణానికి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కోరారు. బుధవారం పాల్వంచలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాల్వంచ సొసైటీ పాలకవర్గం సభ్యులు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ సొసైటీ ద్వారా రైతులకు రుణాలు ఇవ్వడమే కాకుండా సబ్సిడీపై విత్తనాలు, ఎమ్మార్పీ ధరలకు విత్తనాలు పంపిణి చేస్తున్నామన్నారు. 6 ధ్యాన్యం కొనుగోలు

కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. వీటికి సరైన గోడౌన్ సదుపాయం లేదన్నారు. ప్రభుత్వం స్థలం ఏర్పాటు చేసినట్లయితే ఎరువులకు విత్తనాల గోడౌన్, గ్యాస్ ఏజెన్సీ గోడౌన్, కొనుగోలు చేసిన ధాన్యం నిల్వకు గోడౌన్ నిర్మించుకుంటామని, దానికి సరిపడా స్థలం కేటాయించాలని కలెక్టర్ ను కొత్వాల కోరారు. జిల్లా కలెక్టర్ ను సత్కరించిన కొత్వాల, సొసైటీ పాలకవర్గం.. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ను కొత్వాల తోపాటు సొసైటీ పాలకవర్గం సభ్యులు శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడ్గామ్ రామ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధుసూధనరావు, భూక్యా కిషన్, నిమ్మల సువర్ణ, సిఈఓ జి.



లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పీ టిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూర్ జెడ్పీ ఎస్ఎస్ పాఠశాలలో వార్షికోత్సవం..

## పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 19 (అక్షరంన్యూస్)**

ఏనుకూరు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం మరియు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కూరాకుల సైదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 - 25 సంవత్సరంలో పాఠశాల లో జరిగిన కార్యక్రమాలు, వాటిలో విద్యార్థులు సాధించిన విజయాలు ఎన్నారై సంస్థ నుండి పాఠశాల విద్యార్థులకు 15 సైకిల్ ఇప్పించడం మొదలగు వాటి గురించి తెలియజేశారు . గత సంవత్సరం 10వ తరగతిలో 95 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఈ సంవత్సరం అందరి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థులందరూ కూడా ఈ సంవత్సర కాలంలో తాము చదివిన అంశాలన్నీ ఈ రెండు రోజుల్లో ఇంకా బాగా చదువుకొని రానున్న పరీక్షలు బాగా రాసి అందరూ విజయం సాధించాలని విద్యార్థులను కోరారు. ఆ తర్వాత ఆటల పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఈ పాఠశాలలో చదువుకున్న, ఏనుకూరు పాఠశాల ఉపాధ్యాయిని శ్రీమతి కమలాసులోచన వారి తల్లిదండ్రులను పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.

అదే విధంగా పాఠశాలలో పనిచేసే వెళ్లిన శ్రీమతి రాధాకృష మేడం ని కూడా సన్మానించారు.

అనంతరం పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు .ఈ వార్షికోత్సవంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి జి వెంకట్ లక్ష్మి ఉపాధ్యాయులు రాఘవరావు ,శ్రీధర్ ,కస్తూరి, విజయలక్ష్మి ,సులోచన, వర్జినియా, కృష్ణవేణి, శంకర్రావు ,భీమ్ సింగ్, రాంబాబు, నరసింహారావు ,హాతీరామ్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సునీతా విలియమ్స్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు ...మాజీ ఎంపీ నామ





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19( అక్షరంన్యూస్)**

తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకొని భూమిమీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ కుమాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ అంతరిక్ష పరిశోధన రంగంలో విశేష సేవలు అందించిన సునీతా విలియమ్స్ ధైర్య సాహసాలు, అంతరిక్ష ప్రయోగాల్లో వారు చూపించిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనలో మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనమని నామ నాగేశ్వరరావు అన్నారు. సునీతా విలియమ్స్ భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలుస్తారని సైన్స్ మరియు స్పేస్ టెక్నాలజీ అభివృద్ధికి ఇది స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. సునీతా విలియమ్స్ సాధించిన ఘనత ప్రపంచ వ్యాప్తంగా పరిశోధకులకు, వ్యోమగాములకు, యువతకు గొప్ప మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు.

# వైరా గ్రేట్ విజన్ లయన్స్ కు రీజన్ మీట్ లో 11 అవార్డ్స్ ..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 19 (అక్షరంన్యూస్)**

వైరా గ్రేట్ విజన్ క్లబ్ కు 9 నెలల కాలంలో చేసిన సేవలకు గాను 11 అవార్డ్స్ వరించినాయి.. 140 సేవ కార్యక్రమాలకు చేసినందుకు గాను రీజన్ లో సెకండ్ బెస్ట్ క్లబ్ గా నిలిచింది క్యాలెండర్ అవార్డ్స్, పర్మినే%శీ%ట్ ప్రాజెక్ట్ , యూత్ ఎంపవర్ మెంట్ , న్యూ క్లబ్ ఎక్సటెన్షన్ ,మెంబర్షిప్ గ్రోత్ , ఐ క్యాంప్స్ , హంగర్ రిలీఫ్ , విద్యార్థులకు ఆర్థికచేయుత , లాప్టాప్ లు , కుట్టు మిషన్లు , బ్యానర్ ప్రజెంటేషన్ కు అవార్డ్స్ లభించాయి రీజన్ 5 రీజన్ మీట్ లో రీజన్ చైర్మన్ డి.పి.సి రావు అవార్డ్స్ అందించారు న్యూ క్లబ్ లయన్స్ క్లబ్ ఆఫ్ బోనకల్ క్లబ్ ను ఎక్సటెన్షన్ చేసినందుకు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ కు ఇంటర్నేషనల్ అప్పిరిసెషన్ అవార్డు బెస్ట్ ట్రెజరర్ గా వుయ్యూరు రామకృష్ణ సెకండ్ బెస్ట్ జోన్ చైర్మన్ గా ఉంద్రు వరలక్ష్మీ అవార్డ్స్ ను అందుకున్నారు. అవార్డ్స్ అందుకున్న వారిని గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు అందరిని పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమములోజి ఎస్ టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకరరావు, గంగవరపు కిషన్, సెక్రటరీ జాలా పుల్లారావు, జాలా మహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డ మనసుకు అభినందనలు..కొత్తపల్లి వెంకటేశ్వరరావు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 19 (అక్షరంన్యూస్)**

వైరా మండలం రెబ్బవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంతో ఔదార్యంతోతాను పనిచేసిన అన్ని పాఠశాలల్లోపేదవిద్యార్థులను అక్కున చేర్చుకొని చక్కని విద్యాబుద్ధులను నేర్పుతూ చక్కగా పనిచేయటమే కాకుండాఆ విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారికి చేతనైన సహాయాన్ని అందజేస్తున్న మా పాఠశాల ఉపాధ్యాయుడు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దొడ్డా వరప్రసాదరావు దొడ్డ హృదయానికి అభినందనలు తెలియజేస్తున్నామని వైరా మండల విద్యాశాఖ అధికారి మరియు రెబ్బవరం ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయిన కొత్తపల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రజలు క్యాన్సర్ లాంటి మహమ్మారి బారిన పడుతున్నారని, ఇందుకోసం ప్లాస్టిక్ బాటిల్స్ వాడకం బంద్ చేయాలనే కోరికతో 2024-25 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన పదవ తరగతి 43 మంది విద్యార్థిని విద్యార్థులకు సుమారు 5500 రూపాయల విలువ గలిగిన స్టీల్ వాటర్ బాటిల్స్ ను అందజేశారు. ఈ సంవత్సరమే ఈ ఉపాధ్యాయుడు ఈ పాఠశాలకు విచ్చేసారని, ఇక్కడికి వచ్చే ముందు పని చేసిన తాటిపూడి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కూడా ఇటీవల అందరికీ స్టీల్ స్టీల్ బాక్సులు,గ్లాసులు అందజేశారని అంతేగాక ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు సుమారు 20 వేల రూపాయల పైగా నోట్స్ లు ఇతర మెటీరియల్ ని అందజేస్తున్న వరప్రసాద్ సార్ తన ఆధీనంలో లోని తాటిపుడి ప్రాథమికోన్నత పాఠశాల నుండి రెబ్బవరం పాఠశాలకు రావటం ఆనంద దాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, ఉపాధ్యాయులు కిరణ్, లలిత, శ్రీనివాసరావు, వేదన, సూర్య ప్రకాష్ రావు, నరసింహారావు, చంద్రశేఖర్, మోహన్ రావు, భవాని, సరస్వతి, భాగ్యలక్ష్మి, లక్ష్మి, శ్రీలత మరియు పాఠశాలఏ ఏ పీ సి చైర్మన్ తులసమ్మ పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బొమ్మ వెంకన్న



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 18(అక్షరం న్యూస్ )**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న 6 వ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాగారం రోడ్డులో గల బొమ్మ వెంకన్న విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ అధికారం ఉన్న లేక పోయిన హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం బొమ్మ వెంకన్న ఎంతో కృషి చేశారని అన్నారు. పార్టీలకతీతంగా బొమ్మ వెంకన్నకు అభిమానులను ఉన్నారన్నారు. గెలుపోటములు కాకుండా ప్రజలకు సేవా చెయ్యాలని బొమ్మ వెంకన్న అనేవారని తెలిపారు. ఆయన మార్గదర్శకత్వంలో నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. హుస్నాబాద్ శాసన సభ్యుడిగా బిసి రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత మన ప్రాంతానికి దక్కిందన్నారు. బొమ్మ వెంకన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-19(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో అనమేని (గురుకు) సత్యం అనే వ్యక్తి మంగళవారం మృతి చెందడంతో బుధవారం ఆ నిరుపేద కుటుంబాన్ని ముస్తాబాద్ మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు బీఆర్ఎస్ పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు , ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి లు, పరామర్శించారు. వారి కుటుంబం కు ప్రగాఢ సానుభూతి ని తెలిపారు

## పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

### బీ ఆర్ ఎస్ నాయకులు గోపాల్ రావు

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి - 19(అక్షరం న్యూస్ )**



పంచాయతీల్లో పనిచేసే కార్మికులు వేతనాల కోసం ఎదురు చూస్తున్నారని.., రెక్కాడితే గాని డొక్కాడని స్థితిలో జీవితం కొనసాగిస్తున్న గ్రామ పంచాయతీ కార్మకులకు 4 నెలలుగా జీతాలు రాక పోవడంతో కార్మికులు తిప్పలు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు చెల్లించాలని బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ముస్తాబాద్ మండల రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు ప్రభుత్వం కు విజ్ఞప్తి చేసారు. పంచాయతీ కార్మికులకు సుమారు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని. పంచాయతీల అకౌంట్లలో పైసలు ఉన్నా ప్రభుత్వం నిధులను ఫ్రీజింగ్ చేయడంతో ట్రెజరీకి పంపిన చెక్కులు క్లియర్ కావడం లేదని,. దీంతో పంచాయతీ కార్మికులకు, సిబ్బందికి సుమారు రెండు నుంచి నాలుగు నెలలుగా జీతాలు అందడం లేదన్నారు.. ఇచ్చే అతి తక్కువ జీతాలు కూడా నెలనెల రాకపోవడంతో కార్మికులు తిప్పలు పడుతున్నారని.వారికీ పూట గడవడం కూడా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకు ఇచ్చే వేతనాలు సకాలంలో చెల్లించని కారణంగా గ్రామ పంచాయతీ కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో అప్పుల పాలవుతున్నారన్నారు గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు నెలనెలా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రత్యేక పాలనా ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత కోరవడింది అని, గ్రామాలన్ని చెత్త చెదారం తో దర్శనం ఇస్తున్నాయి అన్నారు. గత ప్రభుత్వ హయం లో హరితహారం లో పెట్టిన చెట్లు పచ్చదనం తో ఉండేవాని ప్రస్తుతం చెట్లు ఎండిపోతున్నాయి అన్నారు. సకాలంలో అధికారులు చెట్లకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

## రాజీవ్ యువ వికాసం పథకంలో రేషన్ కార్డ్ తప్పనిసరి అనే నిబంధన తొలగించాలి

### బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సౌల్ల క్రాంతి డిమాండ్.



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-19(అక్షరం న్యూస్)**

నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లో రేషన్ కార్డ్ తప్పని సరి అనే నిబంధన తొలగించాలని ముస్తాబాద్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సౌళ్ళ క్రాంతి డిమాండ్ చేశారు ఈ సందర్బంగా ఒక ప్రకటన లో పేర్కొంటూ గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాటు అధికారంలో ఉండి ఒక్క కొత్త రేషన్ కార్డ్ ఇవ్వలేదని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డ్ లు ఇస్తాం దరఖాస్తు చేసుకోండి అని చెప్పడం తో చాలా మంది నిరుద్యోగ యువత తమ పాత రేషన్ కార్డ్ లో నుండి పేరు తొలగించి కొత్త రేషన్ కార్డ్ కోసం దరఖాస్తు చేశారన్నారు ఇప్పుడు రేషన్ కార్డ్ లో పేరు లేకుండా చాలా మంది ఈ రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేయడానికి ఇబ్బంది పడుతున్నారని క, ప్రభుత్వం వెంటనే ఈ పథకం లో రేషన్ కార్డ్ నిబంధన తొలగించి నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.

# 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణ

### 10వ తరగతి పరీక్షల కోసం 41 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

### జిల్లాలో ఎక్కడా మాస్ కాపీంగ్ జరగకుండా చూడాలి

### 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి , ప్రతినిధి మార్చి- 19 అక్షరం న్యూస్**

జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే సుమారు 7 వేల మంది విద్యార్థుల కోసం 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు . విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది , ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.జిల్లాలోని పరీక్ష కేంద్రాలలో ఎక్కడ మాస్ కాపీంగ్ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపుకు అవసరమైన పోలీసు భద్రత ఉండే విధంగా చూడాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా సమాధాన పత్రాల పంపుటకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత ఇతర శాఖల అధికారులు, పాల్గొన్నారు.



# యాదవ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయండి

### -మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేసిన యాదవులు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 19 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం కల్వచర్ల పరిధిలోని గోకుల్ నగర్ లో యాదవ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు.కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు ని బుధవారం హైదరాబాద్ లో కలిసి కల్వచర్ల గ్రామంలో సుమారు 200యాదవుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, గతంలో నిర్మించిన కుల సంఘం గదులు శిథిలావస్థకు చేరడం మరియు ప్రస్తుత జనాభా పెరుగుదల వల్ల దానిని వినియోగించలేకపోతున్నాము అని తెలుపుతూ కుల సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుకు ఉన్న భూమిలో మిని ఫంక్షన్ హాల్ నిర్మించుకోవడానికి ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని యాదవ సంఘం తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది మరియు సెంటినరీ కాలనీ లో మేకల మార్కెట్ లో జీవనోపాధి పొందుతున్న వారు ప్రస్తుతం ఉన్న స్థలంలోనే రేకుల షెడ్ వేసుకోవడానికి అనుమతులు ఇప్పించాలని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ వారు విన్నవించగా మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ అర్బీ త్రి జనరల్ మేనేజర్ తో మాట్లాడటం జరిగింది. అలాగే తప్పకుండా యాదవ సోదరుల కోసం మినీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని తెలిపారు అనంతరం మంత్రి గారిని యాదవ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి, జ్ఞాపకను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కొయ్యడ కిష్టయ్య ,ఓర్రే సదయ్య,బనుక అంజయ్య, మేకల ఓదెలు,శీలం లక్ష్మయ్య, శీలం కొమురయ్య, బుట్టి రాజయ్య,కురుమల్ల కుమార్, చిగురు సూర్యం, మేకల మారుతి పాల్గొన్నారు.



# రేషన్‌షాపుల్లో అధికారుల పర్యవేక్షణ కరువు!

### ఇష్టారాజ్యంగా షాపుల నిర్వహణ.

### - దాడులు చేపట్టని సివిల్ సప్లయ్, తూనికలు, కొలతల శాఖ అధికారులు..



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 19(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ పట్టణంలోని పలు రేషన్‌షాపుల్లో అధికారుల పర్యవేక్షణ కరువైంది. దీంతో డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలో 8 రేషన్‌షాపులు ఉండగా, కొన్ని షాపులకు ఇన్‌చార్జిలు కొనసాగుతున్నారనే గుసగుసలు వినబడుతున్నయి. రేషన్‌షాపులపై సివిల్ సప్లయ్, తూనికలు, కొలతల శాఖ అధికారుల నిఘా లేకపోవడంతో వినియోగదారులు నష్టపోతున్నారు. ఇటీవల కొన్ని రేషన్‌షాపులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమయపాలన పాటించడం లేదని, వారికి నచ్చిన సమయంలో బియ్యం పంపిణీ చేస్తున్నారని విమర్శలు కూడా ఉన్నాయి. అలాగే కొన్ని ప్రాంతాల్లో అయితే రేషన్‌డీలర్లు రాత్రి సమయంలో ఇష్టానుసారంగా బియ్యం పంపిణీ చేస్తున్నారని కార్డుదారులు చెబుతున్నారు! రేషన్‌షాపుల్లో తనిఖీలు చేపడితే ఎక్కువగా ఉన్న బియ్యం నిల్వలు బయటపడే అవకాశం ఉంటుందని లబ్ధిదారులు అంటున్నారు.

## టీబీఎస్ ఎస్ఎస్ రాష్ట్ర కమిటీ ఎన్నిక

### -విధిగా హాజరై ప్రజాస్వామ్యబద్ధంగా నాయకులని ఎన్నుకోండి

### - డాక్టర్ సముద్రాల విజయ సారథి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 19 అక్షరం న్యూస్:**



ఈనెల 23వ తేదీ ఆదివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్వర్ణగిరి దేవాలయ ఆవరణలో జరగబోయే తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (టి.బి.ఎస్.ఎస్.ఎస్) రాష్ట్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవుల ఎన్నికకు రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపెల్లి జగన్మోహనశర్మ ఆదేశానుసారం ఎన్నికల నిర్వహణ అధికారి దేశపతి రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో విధిగా జిల్లాలోని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య సభ్యులందరూ పాల్గొని ప్రజాస్వామ్యబద్ధంగా సంఘ నాయకులను ఎన్నుకోవాల్సిందిగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య సంఘం రాష్ట్ర కోశాధికారిగా కొనసాగుతున్న డాక్టర్ సముద్రాల విజయసారధి ఒక ప్రకటనలో తెలిపారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

### మనం చేసే సహాయం పేదవారికి ఆకలి తీర్చడమే మేకల మారుతి యాదవ్




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 19 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటినరీకాలనీలోని సాయి శ్రీ మెడికల్ షాప్ యజమాని బొద్దుల వెంకటరమణ రజిత కుమారుడు అభినయ్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని పన్నూరు గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం సింగరేణి యువ బలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ మిత్రుడు ఎంపటి శేషి కుమార్ ద్వారా సింగరేణి యువ బలగం టీంకి కుటుంబ పరిస్థితి చెప్పగానే స్పందించి సహాయం చేసిన బోద్దుల అభినయ్ కి కృతజ్ఞతలు. మనం చేసే సహాయం పేదవారికి ఆకలి తీర్చడమే ధ్యేయంగా పనిచేయాలనే సంకల్పంతో కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు గండి శ్రీనివాస్,సతీష్,భాస్కర్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సమస్యల పరిష్కారంకే "పోలీస్ దర్బార్"

## విధుల్లో నిర్లక్ష్యం వద్దు...అందరం సమన్వయంతో కలిసి పని చేద్దాంలి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూలి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం కమిషనరేట్ ఏఆర్ సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో బుధవారం "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం కు సీపీ హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొని సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... మనమందరం ఒక కుటుంబం. అందరం సమన్వయంతో క్రమ శిక్షణ, ప్రణాళికబద్దంగా డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలీస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విధులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ మరియు యూనిఫామ్ మీద గౌరవం ఉంటే చట్ట వ్యతిరేకమైన పనుల మీద





ఆలోచన రాదు అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోండి. మానసిక శారీర ఒత్తిడి నుండి దూరం కావచ్చు అన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో లో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అధికారులు మరియు వారి కుటుంబ సభ్యులకు హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్,వామన మూర్తి, సంపత్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గోన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా కాలమెల్లదిస్తుంది

**బిజెపి జిల్లా సిద్దిపేట అధ్యక్షులు బైరి శంకర్.**

**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 19(అక్షరం న్యూస్ )**

కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్లనే ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ అన్నారు.బుధవారం పట్టణంలోని ఆర్యవైశ్య భవన్లో బిజెపి హుస్నాబాద్ అసెంబ్లీ కార్యకర్తల సమావేశం బిజెపి హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నో రకాలుగా వైఫల్యాలు చెందుతుందని ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా కాలమెల్లదిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ కావన్న ప్రభుత్వ పథకం అనేది ప్రజలకు రాకుండా చేయడానికి ఈ ప్రభుత్వం చూస్తుందని ఒక రేషన్ కార్డు కూడా ఇప్పటివరకు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని హుస్నాబాద్ కూడా కరీంనగర్ నుంచి పారాషూట్ లీడర్ గా వచ్చిన పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీని కథ%శీ% చేసి పోతాడని ఏ ఒక్క అభివృద్ధి కూడా జరగకుండా నోచుకోలేదని కేంద్ర ప్రభుత్వం ద్వారా జరిగే నిధుల ద్వారా తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకం ద్వారా హుస్నాబాద్ కు అభివృద్ధిలో పాల్పంచుకోలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు హుస్నాబాద్ నియోజకవర్గవివిధ మండలాల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ భూక్య సంపత్ నాయక్ అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి కోహెడ మండల అధ్యక్షులు జలిగం రమేష్ చిగురుమామిడి మండల అధ్యక్షులు సంతోష్ సైదాపూర్ మండలాధ్యక్షులు దంచినాల శ్రీనివాస్ బీమాదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీకాంత్ జిల్లా నాయకులు వడ్లకొండ రవికుమార్ రెడ్డి రవీందర్ రెడ్డి కుమార్ సతీష్ శంకర్ హుస్నాబాద్ పట్టణప్రధాన కార్యదర్శులు తగరం లక్ష్మణ్, రాయికుంట చందు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు పెంచడంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు



**బయ్యారం క్రాస్ రోడ్లో ఘనంగా సంబరాలు**

**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, మార్చి 19(అక్షరం న్యూస్):**

విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం కోట కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం బయ్యారం క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కార్యకర్తలతో కలిసి టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే ఎక్కడ లేనివిధంగా బీసీలకు 42% రిజర్వేషన్లు పెంపుదల చేసిన కాంగ్రెస్ పార్టీకి బీసీ సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని, బీసీలకు ఆత్మగౌరవ ప్రతీకను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీలు ఎల్లప్పుడు అండగా ఉంటారని అన్నారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ బీసీలను పావులుగా వాడుకున్నదే తప్ప, బీసీల సంక్షేమానికి అభివృద్ధికి ఏమాత్రం బాటలు వేయలేదని విమర్శించారు. వచ్చే పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక శాతం ప్రజలను చేకూరుతుందని , తద్వారా బీసీ సాధికార సాధిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాసం పథకాలతో దేశం మొత్తాన్ని తెలంగాణ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన సాగించారని కొనియాడారు. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీకి రెండు కళ్లలాంటివని, మరో పాతికెళ్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు

## కొత్త గూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజ్



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం /ఠ మార్చ్ 19 / అక్షరం న్యూస్ - :**

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారత దేశంలో కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జీవించి నప్పుడే సమాజం లో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని కొత్తగూడెం సింగరేణి కాలరీస్ ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజ్ అన్నారు.చుంచుపల్లి మండలం రుద్రం పూర్ లోని మస్జీద్ - ఏ- ఖుభా లో జమాతే ఇస్లామి హింద్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఒకరి పండుగలను మరోకరు గౌరవించుకోవాలని అన్నారు. కఠోరమైన ఉపవాసాలు మనిషి లో న్యాయం, ధర్మం, ఆప్యాయత అనురాగాలు పెంపోదిస్తాయని అయన తెలిపారు , ఎవరైతే నీతి నిజాయితీ, నైతికంగా ఉన్నతులో వారే నిజమైన దైవభీతి పరులని అన్నారు.మరో అతిధి యస్. ఓ. టు జి.యమ్ కోటి రెడ్డి మాట్లాడుతూ మతాలు వేరైనా మనమంతా ఒక్కటే అని మంచి మానవతా విలువలు పెంచే కఠోరమైన ఉపవాసాలు పాటిస్తూ దేశ వాసులంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన చేయాలి అని కోరారు.జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రంజాన్ మాసం లో ఉపవాసాలు మనిషి లోని చెడులను దూరం చేసి ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా తెలుసుకుని సమాజం లోని నిరుపేదలను ఆదుకునే గుణం అలవడుతుంది అని అన్నారు.



ఈ మాసంలోనే మానవ జీవిత మర్మాన్ని తెలిపే ఖురాన్ అవతరించింది అని, మంచి చెడుల విచక్షణ తెలిపి ఋజు మార్గం చూపే బోధనలు ఇందులో ఉన్నాయి అని, ఆ బోధనలకు అనుగుణంగా జీవించేలా రంజాన్ ఉపవాసాలు శిక్షణ ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ యన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్, కరుణాకర్ , రావూరి శంకర్, గూడెల్లి యాకయ్య, షమీం , ఆలం, సోనూ బాయ్, షబ్బీర్, రబ్బానీ, కరీం తదితరులు పాల్గొన్నారు

## ఎన్టిపిసి కాంటిన్జెన్సీ కార్మికుల టెండర్‌లో

# మార్పు చేసి సంఖ్య పెంచాలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం టౌన్షిప్ లో పనిచేసే కాంటినెన్సీ కాంట్రాక్ట్ కార్మికుల విషయంలో ఎన్ టి పి సి యాజమాన్యం పునరాలోచించాలని ఐఎఫ్టియు అనుబంధ పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం కార్యదర్శి చిలుక శంకర్ ఆధ్వర్యంలో బుధవారం సివిల్ డీజిఎంకు వినతిపత్రం సమర్పించారు. ప్రతి సంవత్సరం కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య పెంచాల్సింది పోయి తగ్గించే కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. టెండర్ వచ్చిన కాంట్రాక్టర్ ఎక్కువమందిని తీసుకొని రొటేషన్ పద్ధతిలో పనులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు అయితే ఈ ఏడాది ఆరెడుగురు కార్మికుల సంఖ్య తగ్గించడం వళ్ళ ఆనేక మంది ఉపాధి కోల్పోతున్నారని వారు పేర్కొన్నారు. తిరిగి టెండర్ పెంచాలని వారు కోరారు. కొత్తగా డిపెండెంట్ గా ఉద్యోగంలో చేరిన కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని ఆయన వివరించారు.

# 12 కిలోల గంజాయి స్వాధీనం

## చేసుకున్న ఎన్టిపిసి పోలీసులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 19 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస**

ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ తన సిబ్బందితో బుధవారం సాయంత్రం మెటీరియల్ గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మాల మల్లేశం ( 33 కరీంనగర్) అనునతడు సీలేరు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో 12 కిలోల గంజాయి గుర్తు తెలియని వద్ద కొనుగోలు చేసి తన యొక్క కారు మారుతి ఎక్స్ప్రెస్సో లోడ్ చేసుకొని సీలేరు నుండి వయా కొత్తగూడెం, ములుగు, ఏటూరునాగారం మీదుగా ఎన్టిపిసి ప్రాంతానికి వచ్చి ఇక్కడ లేబర్లకి కొంత మొత్తం అమ్మి సొమ్ము చేసుకొని మిగిలినది కరీంనగర్లో నివాసముండే తన ఇంటిలో దాచిపెట్టి తరువాత అమ్ముంకుందామని తీసుకవెళ్ళుతుండగా. మార్గం మధ్యలో ఎన్ టి పి స పోలీస్ వారు పట్టుకొని నిందితుని వద్ద నుండి 12 కిలోల గంజాయి మరియు కారును స్వాధీనం చేసుకున్నామని ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును సవాల్ చేస్తు కోర్టుకెళ్తాం



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 19:**

ఎస్సీ వర్గీకరణ బిల్లును సవాల్ చేస్తు కోర్టుకెళ్తామని మాలమహానాడు జిల్లా నాయకుడు రాసమల్ల మల్లేష్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శాస్త్రీయత కలిగిన బిల్లు అయితే కమీషన్ రిపోర్టు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ బిల ను ఎందుకు ప్రవేశపెట్టడం లేదో... తెలంగాణాలో మాత్రం వర్గీకరణకు బీజేపీ అనుకూలంగా వ్యవహరించడంలోని మతలబు ఏమిటో అర్థం కావడం లేదని వాపోయారు. ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయత లేని బిల్లు అని, వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడమంటే మాలలను అణచివేయడమేనని, అందుకు కాంగ్రెస్తో పాటు బీజేపీ, వివిధ రాజకీయ పార్టీలన్ని ఒక్కటయ్యాయని విమర్శిం చారు. మాలలు ప్రత్యక్ష ఉద్యమాలను చేపట్టి రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు ఎడ్ల బాలరాజు, రాసమల్ల రాజేష్, మధు. రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకంలో తెలంగాణ ఉద్యమకారులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి..

### -తెలంగాణ ప్రజా కళాకారుడు సిద్దెల హుస్సేన్ డిమాండ్..

**భద్రాద్రికొత్తగూడెం,పినపాకమార్చి 19(అక్షరం న్యూస్) :**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువకులకు సంపూర్ణ ఉపాధిని కల్పించే " రాజీవ్ యువ వికాస పథకంలో తెలంగాణ ఉద్యమకారులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, తెలంగాణ ప్రజా కళాకారుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సిద్దెల హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ, మలిదశలో ఉద్యమ కారులు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ఇప్పటికీ నిరుద్యోగులుగానే ఉన్నారని, గత ప్రభుత్వం ఉద్యమకారులకు ఎటువంటి ఉపాధి అవకాశాలను కల్పించలేదని, పోలీస్ కేసులే మిగిలాయని అన్నారు, కోటి ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రేవంత్ రెడ్డి సర్కార్ ని, తెలంగాణ ప్రజలు భుజాన వేసుకుని అధికారంలో కూర్చుండబెట్టారు, అందులో తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు, అమరవీరుల కుటుంబాలు కీలక పాత్ర పోషించాయన్నారు, గౌరవనీయులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, తెలంగాణ ఉద్యమకారుల కోసం, వారి సంక్షేమం కోసం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి రెండు వందల యాభై గజాల ఇంటి స్థలం కేటాయించాలని, యువత ఉపాధికి పెద్ద పీట వేసే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా, ఉద్యమకారులకు యూనిట్లు కేటాయించాలన్నారు. తద్వారా తెలంగాణలోని ఉద్యమకారులకు కొంతమేర ఉపాధి అవకాశాలు కల్పించినట్లు ఉంటుందని తెలియజేశారు.

# తల్లి తండ్రుల లకు గౌరం పెరగలంటే మీ సదువు తోనే సాధ్యం

## - డిసిపి కరుణాకర్



**ఓదెల/ పెద్దపల్లి మార్చి.19 (అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో పోలీసులు మీకోసం లో బాగ%శీ%గాపోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యం లో సిపి ఆదేశాలతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా డిసిపి పి కరుణాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు విద్యార్థులకు పెన్నులు పరీక్ష ప్యాడ్లు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలుఎలాంటి భయలు లేకుండా నిర్భయంగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి అన్నారు అదేవిధంగా ఒత్తిడి నీ అధిగామించి పరీక్షలకు సిద్ధం కావాలి అన్నారు తల్లిదండ్రులకు గౌరవం పెరగాలంటే కేవలం ఒక విద్య వల్లనే సాధ్యమని పిల్లలు విద్యావంతులైతేనే తల్లిదండ్రులకు గౌరవం పెరుగుతుందని అన్నారు సెల్ఫోన్ చూస్తూ జీవితాలను చీకటిమయం చేసుకోకూడదని సెల్ఫోన్ పక్కనపెట్టి పుస్తకాలతో కుస్తీ పట్టాలని అన్నారు ఒక పట్టుదలతో పరీక్షలు రాసి పై చదువులు చదవడం కోసం ఆరాటపడాలని విద్యకు ధనవంతులు నిరుపేదలు కులబేదాలకు తావు లేదని మంచి హృదయంతో మంచి ఆలోచనతో మంచి ర్యాంకులు సాధించి రేపటి భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ మాట్లాడుతూచదువు అనేది ఊరికనే రాదని ఒక క్రమశిక్షణ ఒక సాధన ఒక పట్టుదల తోటే సాధ్యమైతుందని అవన్నీ విద్యార్థుల్లో ఉండాలని కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహాపురుషులవుతారు అని అన్నారు ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలని అన్నారు. పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన విడి ఆత్మవిశ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు నిర్భయంగా ఎలాంటి భయాలకు, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలు రాయాలని సూచించారు.. ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. దాదాపుగా ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులే ఉంటారువారందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తారు కాబట్టి వారికి సహకారంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదవ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టుగా భావించి చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని అనంతరం డిసిపి ఏసిపి ఇతర పోలీసు అధికారులు అందరూ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్, సిబ్బంది, వై రమేష్ ఎంఈఓ,, హరి ప్రసాద్ జిహెచ్ఎంఈఓ జి అంజన్ కుమార్, అనిత సైకియాట్రిస్ట్, లక్ష్మీనారాయణ ఇన్చార్జ్ హెచ్ఎం జెడ్ పి హెచ్ ఎస్ ఓదెల, బి సాంబయ్య జిహెచ్ఎంపిహెచ్ఎస్ పోత్కపల్లి, ఎన్ ఏసుదాసు జిహెచ్ఎం జడ్.పి.హెచ్.ఎస్ కొలనూరు, వై రమేష్ జిహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ కనగర్తి, ఈ జె సర్వోత్తమ్ రెడ్డి ఇన్చార్జి హెచ్ఎం జడ్.పి.హెచ్.ఎస్ గుంపుల, జి శ్రీనివాస్ ప్రిన్సిపల్ మోడల్ స్కూల్, కే జ్యోతి కేజీబీవీ స్కూల్ ఓదెల, మరియు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

---

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

## - మంథని సిఐ రాజు గౌడ్

## - రామయ్య పల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 19 అక్షరం న్యూస్:**
గ్రామాల్లో తగాదాలు, గొడవలు పడరాదని అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మంథని సీఐ రాజు గౌడ్ అన్నారు. బుధవారం రామగిరి మండలంలోని రామయ్య పల్లి గ్రామంలో ఎస్ ఐ పెట్టం చంద్రకుమార్ తో కలిసి సీఐ ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్థి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గాంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మహిళలు మరియు బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో తగాదాలు, గొడవలు పడరాదని, అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని అన్నారు.మద్యం, గంజాయి ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా అడ్డుకట్ట వేయడానికి గ్రామస్థులు సహకారం అందించాలని సూచించారు.ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా. చెడునడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్నవారికి పోలీస్ అధికారుల కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



## పరమార్శ

**రామగిరి( పెద్దపెల్లి జిల్లా,) మార్చ్ 19 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన రాచకొండ శంకర్ తాడిచర్ల ఏఎన్ఆర్ కంపెనీలో ఆపరేటర్ గా పని చేస్తున్నాడు ఇటివల డ్యూటీ కి వెళ్తున్న సమయంలో రామయ్య పల్లె స్టేజ్ వద్ద ఇసుక లారీ ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి హాస్పటల్ చికిత్స పొందిన అనంతరం నాగేపెల్లి గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న రాచకొండ శంకర్ ను బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని త్వరగా కోలుకోవాలని అన్నారు.

### ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను

# సద్వినియోగం చేసుకోండి

## - సేవా అధ్యక్షురాలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 19 అక్షరం న్యూస్:**
సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు అన్నారు. బుధవారం లద్నాపూర్ గ్రామంలోని సేవా భవన్ నందు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకరరావు సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని అన్నారు. గతంలో శిక్షణ పొందిన చాలా మంది మహిళలు, ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతూ, ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సేవా కార్యదర్శి మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, శిక్షకురాలు స్వప్న, అభ్యర్థులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు పాపన్న పేరు నామకరణం చేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 19:**
జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరుగా నామకరణం చేయాలని గౌడ సంఘం జిల్లా నాయకుడు మల్కపురం లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ గౌడ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఈ నెల 21న చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్లను గౌడ సంఘం నాయకులు బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. సమావేశంలో గౌడ సం ఘం నాయకులు పుల్ల రవి, గైని శ్రీనివాస్, మల్కపురం శ్రీకాంత్, చెరుకు భాస్కర్, బత్తిని మల్లేష్, బాల్నే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు హర్షనీయం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 19:**
శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం హర్షణీయమని జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ రఘునాథపల్లి మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ అన్నారు. బుధవారం అయన మాట్లాడుతూ మాదిగల ఆర్థిక స్థితి గతులపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం న్యాయమైన ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీ మొదటి నుండి మద్దతు పలుకుతున్నదని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి 2014లోనే ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని గుర్తు చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై నాన్చివేత ధోరణిని నిరసిస్తూ అప్పట్లో బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ లో కేంద్రాన్ని ప్రశ్నించారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎస్సిల జనాభను సమగ్రంగా సేకరించి అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పూర్తయితే ప్రభుత్వ ఉద్యో గాల్లో, రాజకీయాల్లో అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆకాంక్ష నెరవేరడానికి మందకృష్ణ మాదిగ, పోరాట వీరులుగా నిలబడ్డ ఎమ్మార్పీఎస్ శ్రేణులకు, యావత్తు మాదిగ జాతికి, అండగా ఉన్న సమాజానికి ముసిపట్ల విజయ్ ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**రామగిరి )పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 19 అక్షరం న్యూస్:**
రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 174 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 46 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 25 మంది ఉద్యోగులు హాజరై, 22 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం జి.రఘుపతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.తిరుపతిరావు, బి.శ్రీనివాస్, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎల్ పి మైన్‌లో జనరల్ మజ్దూర్

# కార్మికుడికి గాయాలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 19 అక్షరం న్యూస్:**
ఏ ఎల్ పి మైన్ లో రిలే బి సెకండ్ షిఫ్ట్ మంగళవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో బండి సురేష్ జనరల్ మజ్దూర్ కార్మికుడికి 91 లెవెల్ లో పైప్ లైన్ కడుతుండగా 4 ఇంచ్ పైప్ భుజం పైన పడి చెయ్యి విరగడం జరిగింది. వెంటనే ఏరియా హాస్పిటల్ తరలించగా అక్కడ నుండి కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ కు తరలించారు. కార్మికుడికి చెయ్యికి ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పడం జరిగిందన్నారు. 91 లెవెల్ 4 ఇంచ్ పైప్ లైన్ కడుతున్న వర్క్ ప్రదేశంలో 6 గురు కార్మికులతో బ్యాచ్ పెట్టడం జరిగినది. ఇందులో సురేష్ జనరల్ మజ్దూర్ మిగతా కార్మికులు కొత్తవారు కావడం, అక్కడ మల్టీ జాబ్ వర్కర్ కానీ సపోర్ట్ మెంట్ కానీ కనీసం సీనియర్ కార్మికులు కూడా లేరని అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని తెలిపారు. ఏ ఎల్ పి లో డెసిగ్నేషన్ పర్సన్స్ ని సర్ఫేస్ లో పైరవీలతో పెడుతూ ఏమీ తెలియని కార్మికులకు పని అప్పజెప్పి ఆసుపత్రి పాలు చేస్తున్నారు అన్నారు. ఇకపై కార్మిక ప్రాణాలతో చెలగాటం ఆడితే ఊరుకోమని యాజమాన్యం, హెచ్ ఎం ఎస్ బ్రాంచ్ కమిటీ మరియు హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ రియాజ్ అహ్మద్ తెలిపారు.

# 'సీస్పేస్'.. తొలి ప్రభుత్వ రంగ ఓటీటీ ప్లాట్‌ఫామ్




తిరువనంతపురం: భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఓటీటీమార్కెట్ క్రమంగా విస్తరిస్తోంది. ఇప్పటిదాకా ప్రైవేటు సంస్థలు మాత్రమే ఈ సర్వీస్‌లను అందిస్తున్నాయి. ఇకపై ప్రభుత్వ రంగ సంస్థలు ఓటీటీ సర్వీసులను అందించనున్నాయి. తాజాగా కేరళ 'సీస్పేస్' పేరుతో ఓటీటీ సర్వీస్‌లను అందించేందుకు సిద్ధమైంది. మార్చి 7న సీఎం పినరయి విజయన్ ప్రారంభించనున్నారు. దేశంలో తొలి ప్రభుత్వ రంగ ఓటీటీ వేదిక ఇదేనని కేరళ సాంస్కృతిక శాఖ మంత్రి సాజి చెరియన్ తెలిపారు. "ప్రస్తుతం ఓటీటీల్లో ప్రసారమవుతున్న కంటెంట్ ఎంపికలో అసమానతలు ఉన్నాయి. వాటి ప్రసారాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయి. వాటికి ప్రతిస్పందనగా సీస్పేస్‌ను ప్రారంభిస్తున్నాం" అని కేరళ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ షాజీ ఎన్ కరున్ తెలిపారు. ఈ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇందులో ప్రసారమయ్యే కంటెంట్‌ను ఎంపిక చేసేందుకు 60 మంది సభ్యులతో కూడిన ప్యానెల్ నియమించారు. సీస్పేస్ కోసం ఇప్పటి వరకు 42 చిత్రాలను ఎంపిక చేశారు. 'పే ఫర్ వ్యూ' ఆధారంగా నిర్మాతలకు చెల్లింపులు చేస్తారు. రూ. 75 ధరకు యూజర్లు సినిమా చూడొచ్చు. తక్కువ నిడివి ఉన్న కంటెంట్‌ను సగం ధరకే వీక్షించే అవకాశం కల్పిస్తున్నారు. నూతన దర్శకులు తమ చిత్రాల కోసం సీస్పేస్ ద్వారా క్రౌడ్ ఫండింగ్ చేసుకోవచ్చు. చాలా మంది నిర్మాతలు తమ చిత్రాలను నేరుగా ఓటీటీల్లో విడుదల చేయడం వల్ల లాభాలు తగ్గుతున్నాయని పలువురు ఎగ్జిబిటర్లు, పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా థియేటర్లలో విడుదలైన సినిమాలను మాత్రమే సీస్పేస్‌లో విడుదల చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. వాటితోపాటు ప్యానెల్ అనుమతి పొందిన షార్ట్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీలు, ప్రయోగాత్మక చిత్రాలను స్ట్రీమింగ్ చేస్తారు. ఈ ఓటీటీ ద్వారా వచ్చిన లాభాల్లో కొంత మొత్తాన్ని చిత్ర పరిశ్రమలో ఉపాధిలేని నిపుణుల సంక్షేమం కోసం వినియోగించనున్నట్లు తెలిపారు.

# ఎలక్ట్రిక్ వాహనాలతోనూ కాలుష్యం..



దిల్లీ: పర్యావరణ పరిరక్షణ కోసం భారత్ సహా ప్రపంచ దేశాలు ఎకో ఫ్రెండ్లీ విధానాలను అనుసరిస్తున్నాయి. ముఖ్యంగా వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల (%జుఎ%)ను ప్రత్యామ్నాయంగా భావిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఈవీలు అందుబాటులోకి వచ్చాయి. భారత్‌లో కూడా ప్రముఖ కార్ల తయారీ సంస్థలు ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలను విక్రయిస్తున్నాయి. అయితే, పెట్రోల్, డీజిల్ కార్ల కంటే ఈవీలు కాస్త అధిక కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్నాయట. 'ఎమిషన్ అనలటిక్స్' అనే సంస్థ రెండు రకాల కార్లలోని బ్రేకింగ్, టైర్ల నుంచి విడుదలయ్యే రేణువులపై జరిపిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. సాధారణ కార్ల ఇంజిన్ కంటే ఈవీల్లోని బ్యాటరీలు ఎక్కువ బరువుగా ఉంటాయి. దీంతో బ్రేక్ వేసినప్పుడు టైర్లపై అధిక ఒత్తిడి ఏర్పడి హానికారక రసాయనాలను గాలిలోకి విడుదల చేస్తున్నాయని తెలిపింది. ఇది పెట్రోల్, డీజిల్ కార్లలో విడుదలయ్యే వాటి కంటే అధికమని వెల్లడించింది. సింథిటిక్ రబ్బర్, ముడి చమురుతో టైర్లను తయారు చేస్తుండటం ఇందుకు ప్రధాన కారణమని నివేదికలో పేర్కొంది. పర్యావరణ హితం కోసం చాలా దేశాల్లో ఈవీలకు ప్రత్యేక ప్రోత్సహకాలు అందిస్తున్నారు. క్రమంగా వీటి వినియోగం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో తయారీదారులు ఈవీల బ్రేకింగ్ వ్యవస్థ, టైర్ల నుంచి విడుదలయ్యే కర్బన ఉద్గారాలను తగ్గించడంపై దృష్టి సారించాలని 'ఎమిషన్ అనలటిక్స్' సంస్థ సూచించింది. గతంలో ఐఐటీ కాన్పూర్ నిర్వహించిన అధ్యయనం ఇదే విషయాన్ని వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ వాహనాల కంటే ఈవీల తయారీ, ఛార్జింగ్ కోసం ఉత్పత్తి చేసే విద్యుత్ వల్ల ఎక్కువ ఉద్గారాలు విడుదలవుతున్నాయని నివేదికలో పేర్కొంది.





## ఆల్‌టైమ్ గరిష్ఠాలకు సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి సరికొత్త జీవనకాల గరిష్ఠాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత అమాంతం పుంజుకున్నాయి. ముఖ్యంగా ప్రైవేటు బ్యాంకు షేర్లు కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. దీంతో సెన్సెక్స్ 74 వేలు, నిఫ్టీ 22,400 పాయింట్ల ఎగువన ముగిశాయి.
సెన్సెక్స్ ఉదయం 73,587 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు నష్టాల్లోనే కొనసాగింది. తర్వాత కొనుగోళ్ల మద్దతుతో బలంగా పుంజుకుంది. ఇంట్రాడేలో 74,151.27 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. చివరికి 408.86 పాయింట్ల లాభంతో 74,085.99 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 117.75 పాయింట్ల లాభంతో 22,474 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 22,497.20 వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. డాలరుతో రూపాయి మారకం విలువ 7 పైసలు బలపడి 82.83గా ఉంది. సెన్సెక్స్‌లో కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు రాణించాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, మారుతీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టపోయాయి. ఆసియా మార్కెట్లో మిశ్రమంగా ముగియగా.. యూరప్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ 82.70 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. ఔన్సు బంగారం 2134 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## రాత్రి పడుకొనే ముందు 1 గ్లాస్ గోరువెచ్చని నీరు తాగితే...



ప్రతి రోజు 4 లీటర్ల నీటిని తాగితే ఎటువంటి సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటామని నిపుణులు చెప్పుతున్నారు. కొంతమంది రాత్రి పడుకొనే ముందు మంచి నీటిని తాగుతూ ఉంటారు. అయితే గోరువెచ్చని నీటిని తాగితే ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయి. ఉదయం గోరువెచ్చని నీటిని తాగితే ఆరోగ్యానికి చాలా మంచిదని అందరికీ తెలుసు. అయితే, రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుందాం. జీర్ణ వ్యవస్థ చురుకుగా పనిచేసి తీసుకున్న ఆహారం త్వరగా జీర్ణం అవుతుంది. దాంతో గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం మరియు మార్నింగ్ సిక్నెస్ వంటి సమస్యలు ఉండవు. అలాగే శరీరంలో అదనంగా పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు ఉన్నవారు రాత్రి పడుకొనే ముందు ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగితే చాలా మంచి ప్రయోజనం కనపడుతుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, తలనొప్పి, డిప్రెషన్ వంటి సమస్యలు ఏమి ఉండవు. ఈ మధ్య కాలంలో చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతూ ఉన్నారు. ఈ సమస్య ఉన్నవారు ప్రతి రోజు గోరువెచ్చని నీటిని రాత్రి పడుకొనే ముందు తాగితే మంచి నిద్ర పడుతుంది. ఉదయం లేవగానే రీఫ్రెష్ గా ఉంటారు. రాత్రిపూట వేడి నీటిని తాగడం వల్ల అంతర్గత శరీరంలో ఉష్ణోగ్రత పెరుగుతుంది. దీని కారణంగా చెమట వచ్చి శరీర రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ప్రతి రోజు ఇలా చేయడం ద్వారా శరీరం నుండి టాక్సిన్స్ తొలగిపోతాయి. చర్మ సమస్యలు ఏమి లేకుండా చర్మం కాంతివంతంగా మెరుస్తుంది. కాబట్టి రాత్రి పడుకొనే ముందు ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిని తాగి ఇప్పుడు చెప్పిన ప్రయోజనాలను పొందండి.
గమనిక: ఈ ఆర్టికల్ లో పేర్కొన్న అంశాలు, సూచనలు కేవలం మీకు అవగాహన కల్పించడం కోసమేనని గమనించగలరు. వీటిని వైద్య సలహాగా భావించకూడదు.

## జామ ఆకులతో టీ చేసుకుని తాగితే.. మధుమేహం పరారవుతుందట..!





మధుమేహం భారతదేశంలో చాప కింద నీరులా పెరుగుతున్న ఆరోగ్య సమస్య. వృద్ధుల్లోనే కాదు యువత, చిన్నారుల్లో కూడా మధుమేహం పెరుగుతోంది. దీనికి వైద్య చికిత్స ముఖ్యం. అయితే, డయాబెటిస్‌ను ఇంటి నివారణల సహాయంతో కూడా నియంత్రించవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే ఇంటి నివారణలో అనేకం ఉన్నాయి. అందులో ఒకటి జామ ఆకులు కూడా ఉపయోగపడుతున్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. జామ ఆకులను తీసుకోవడం మధుమేహాన్ని నియంత్రించడంలో ప్రభావవంతంగా ఉంటుందని సూచిస్తున్నారు. జామపండులో ఫైబర్, విటమిన్ సి, యాంటీ హైపర్గ్లైసీమిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. జామ ఆకుల్లో యాంటీ డయాబెటిక్ గుణాలు ఉన్నాయి. మధుమేహాన్ని పూర్తిగా నయం చేయడం కష్టం. అయితే, మందులు, సరైన ఆహారంతో దీనిని నియంత్రించవచ్చు. జామ టీ తాగడం వల్ల మధుమేహం అదుపులో ఉంటుంది. ఇందుకోసం 8-10 జామ ఆకులను తీసుకుని కప్పు నీటిలో వేసి మరిగించాలి. ఈ నీటిని సగానికి తగ్గించే వరకు మరిగించి వడగట్టి వాడండి. జామ ఆకులోనూ యాంటీ ఆక్సిడెంట్, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. జామ టీ తాగడం వల్ల రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని కూడా తగ్గించవచ్చు. మధుమేహం అనేది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించలేని లేదా చాలా ఎక్కువగా ఉండే పరిస్థితి. ఇది వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. మధుమేహం శరీరంలోని ఇతర అవయవాల పనితీరుపై ప్రభావం చూపుతుంది.

మధుమేహం ఉన్నవారు తక్కువ పిండిపదార్థాలు, గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహారాన్ని తినాలి. పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కూడా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. మధుమేహం అనేది జీవనశైలి వ్యాధి. కాబట్టి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం చాలా ముఖ్యం.

అల్పాహారం కోసం ప్రోటీన్-రిచ్ ఫుడ్స్ తినడం వల్ల రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగకుండా నిరోధించవచ్చు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. ఫైబర్ తక్కువగా, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహారాన్ని తినడం వల్ల రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరుగుతుంది.

# డబుల్ బెడ్రూం'లలో మండల జర్నలిస్టులకు ప్రాధాన్యం..

## ఆస్తి పన్ను చెల్లించనిచో ఆస్తుల జప్తు

- పన్నులు చెల్లించటానికి చివరి తేదీ మార్చి 31
- పన్నులు చెల్లించనిచో మున్సిపల్ చట్టం 2019, రెవెన్యూ రికవరీ చట్టం 1864
- ప్రకారం ఆస్తులు జప్తు చేయబడును.




చొప్పదండి /కరీంనగర్, మార్చి 19( అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రోజున మున్సిపల్ కమీషనర్ %ఎవ%. నాగరాజు ఆస్తి పన్ను, నీటి పన్ను, లైసెన్స్ ఫీజు, ఇతర పన్నులలు వంద శాతం వసూలు చేయాలని వార్డు ఆఫీసర్ లు, బిల్ కలెక్టర్ లతో నిర్వహించిన సమావేశం లో నిర్ణయించారు. మున్సిపల్ చట్టం 2019 ప్రకారం ఆస్తి పన్ను చెల్లించని డీఫాల్టర్ లు మొండి బకాయి దారుల యొక్క ఆస్తుల జప్తు చేయుటకి, నల్లా కనెక్షన్ లు తొలగించుటకి ఆదేశించారు.చొప్పదండి పట్టణం లోని గృహ, వాణిజ్య సముదాయాల యొక్క యజమానులు అందరూ 2024- 25 ఆర్థిక సంవత్సరము మార్చి 31 తో ముగియచున్నందున ఆస్తి పన్ను, నీటి పన్ను, లైసెన్స్ ఫీజు, ఆడ్వర్టైజ్మెంట్ ఫీజు బకాయిలు వెంటనే చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించగలరని మున్సిపల్ కమీషనర్ తెలిపారు. లేనిచో మున్సిపల్ చట్టం - 2019, రెవెన్యూ రికవరీ 1864 చట్టం నిబంధనలను అనుసరించి పన్ను బకాయిదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణతో దళిత జాతికి నూతన శకం ప్రారంభం

**ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి**



చొప్పదండి /కరీంనగర్,మార్చి 19 (అక్షరం న్యూస్)

30 సంవత్సరాల పోరాటంలో దళిత జాతి అభ్యుదయానికి సహకరించిన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దళిత జాతి ఏబిసిడి వర్గీకరణ పోరాటంలో పాల్గొన్న దళిత ఎమ్మెల్యేలు గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ , ప్రభుత్వ విప్ వడ్లురి లక్ష్మన్ కుమార్ , కవ్వంపల్లి సత్యనారాయణ , వీరేశం , ఆరెపల్లి మోహన్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో దళిత జాతికి ఒక స్వాతంత్రం వచ్చిన దినోత్సవముగా దళిత జాతి ప్రదాత తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,దళిత జాతి అభ్యుదయానికి పాల్పడిన దళిత జాంబవంతుల వారసులు లక్ష్మణ్, సత్యనారాయణ, దామోదర్ నరసింహ లకు ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా యుత్ అధ్యక్షులు దికొండ కుమారస్వామి కృతజ్ఞతలు తెలియచేసారు.

## హక్కుల కోసం పోరాడిన సంగయ్య ధన్యజీవి..

**9వ వర్ధంతి సభలో బాగం**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)

తుది శ్వాసవరకు కార్మికుల హక్కుల కోసం పోరాడిన మేకల సంగయ్య ధన్యజీవి అని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఖమ్మం నగరంతోపాటు జిల్లా వ్యాపితంగా కార్మికులను సమీకరించి వివిధ వర్గాలకు సంబంధించిన సంఘాలను ఏర్పాటు చేసి సంఘాల సంగయ్యగా పేరొందారన్నారు. మేకల సంగయ్య 9వ వర్ధంతి సందర్భంగా గిరిప్రసాద్భవన్లో సంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగిన సభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వామ పక్ష ఉద్యమాలలో పనిచేశారని తుది శ్వాస వరకు తను నమ్మిన సిద్దాంతానికి కట్టుబడి పనిచేశారన్నారు. తొలుత సాయుధ పోరాటంలో పనిచేసిన తరువాత భారత కమ్యూనిస్టుపార్టీలో చేరి పార్టీ విస్తృతికి కృషి చేశారన్నారు. సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులుగా, పట్టణ కార్యదర్శి, ఎ.ఐ.టి.యు.సి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సుదీర్ఘకాలం సేవలందించారన్నారు. సంగయ్య ఆశయ సాధనకు పునరంకితం కావాలని హేమంతరావు పిలుపునిచ్చారు. పాలకవర్గం తీరు మారుతున్న సామాజిక పరిస్థితుల్లో కమ్యూనిస్టుల అవసరాన్ని పెంచుతున్నాయన్నారు. వర్గ చైతన్యం కోసం తీవ్రమైన కృషి జరగాలని హేమంతరావు కోరారు. ఆర్థిక అంతరాలు పేదల జీవనోపాధికి సవాళ్ మారడమే కాకుండా భవిష్యత్లో ఆశాంతికి కారణమవుతాయని హేమంతరావు హెచ్చరించారు. కమ్యూనిస్టుల పోరాటాలే దేశంలో సంక్షేమ పథకాల అమలు హక్కుల సాధనకు కారణమయ్యాయని హేమంతరావు తెలిపారు. అమరుల వారసత్వాన్ని కొనసాగిస్తూ భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధంకావాలని ఆయన కోరారు. సభలో సి.పి.ఐ జిల్లా సహాకార్యదర్శి దండి సురేష్ జిల్లా కార్యవర్గసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, శింగునర్సింహారావు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితిసభ్యులు ఎస్.కె.గోవిందరావు, కొండపర్తి గోవిందరావు, మేకల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నగరంలో ఇఫ్తార్ విందుకు హాజరైన మంత్రి పొంగులేటి..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)

ఖమ్మం : నగరంలోని ఖిల్లా బజార్ లో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుడు జిలానీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇఫ్తార్ విందును ప్రారంభించి ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మంత్రిని ముస్లిం మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

---

- టీడబ్ల్యూజేఎఫ్ వినతితో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ..
- ఇండ్ల స్థలాలు లేని చోట 'బెడ్రూంలు' ఇచ్చేందుకు కృషి...
- మంచి సూచనని ఫెడరేషన్ నేతలకు కలెక్టర్ అభినందనలు..
- నేటి నుంచి జర్నలిస్టుల కోసం రేషన్ కార్డుల డ్రైవ్.
- కలెక్టరేట్ మీసేవ కేంద్రం ద్వారా అప్లికేషన్స్ : అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)

జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నిర్మించి ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూంలను ఆయా మండలాల్లోని జర్నలిస్టులకు కేటాయించాల్సిందిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) చేసిన విజ్ఞప్తికి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సానుకూలంగా స్పందించారు. మంచి సూచన చేశారంటూ ఫెడరేషన్ నేతలను అభినందించారు. కొణిజర్ల మండలం తనికెళ్ల ఉన్నత పాఠశాల సందర్శనకు బుధవారం వెళ్లిన కలెక్టర్ ను టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరు కూడా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారే కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని కోరారు. మండలాల్లో ఇండ్ల స్థలాలు అందుబాటులో ఉంటే వాటిని కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అందుబాటులో ఉన్న డబుల్ బెడ్రూంలను జర్నలిస్టులకు కేటాయించాలని విజ్ఞప్తి చేయడంతో కలెక్టర్ స్పందించారు. చాలా మంచి సూచన.. కచ్చితంగా ఈ దిశగా ఆలోచన చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని వివిధ మండలాల్లో అందుబాటులో ఉన్న డబుల్ బెడ్రూంల వివరాలను కలెక్టర్ కు వినతిపత్రంతో పాటు సమర్పించడంతో ఇండ్ల స్థలాలు అందుబాటులో లేని చోట డబుల్ బెడ్రూంల కేటాయింపుల్లో జర్నలిస్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లాకు 8,956 ఇండ్లు మంజూరు అయ్యాయని, 7,229 టెండర్ల కేటాయింపు కాగా 6,107 నిర్మాణాలు పూర్తయ్యాయని, 5,581 ఇండ్లు కేటాయించగా... ఇంకా 655 నిర్మాణ దశలో ఉన్నాయని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు వివరించారు. వీటితో పాటు నిర్మాణం పూర్తయిన 526 ఇండ్లు, 467 టెండర్లు పూర్తయి ఇండ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సి ఉందని వీటన్నింటిలోనూ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరడంతో కలెక్టర్ అంగీకరించారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, స్వేచ్ఛ సాగర్, సుభాన్, రవి, శరత్ తదితరులు ఉన్నారు.

### నేటి నుంచి జర్నలిస్టుల కోసం రేషన్ కార్డుల డ్రైవ్

టీడబ్ల్యూజేఎఫ్ నేతల విజ్ఞప్తి మేరకు గురువారం నుంచి జర్నలిస్టుల రేషన్ కార్డుల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కలెక్టరేట్ లో బుధవారం తనను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ ఐడీవోసీ (కలెక్టరేట్) మీసేవ కేంద్రం ద్వారా జర్నలిస్టులు గురు, శుక్ర, శనివారాల్లో అప్లికేషన్ చేసుకుంటే వెంటనే ఆ దరఖాస్తులను పరిశీలించి రేషన్ కార్డు ఇచ్చేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఆన్ లైన్ అయిన వెంటనే తహశీల్దారు, డీఎస్ వో జాప్యం లేకుండా అప్రూవ్ చేసేలా చూస్తామన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు తిరిగి అప్లికేషన్ చేయాల్సిన అవసరం లేదని సూచించారు. మీ సేవ కేంద్రాల అక్ నాలెడ్జ్మెంట్ తీసుకు వస్తే వెంటనే రేషన్ కార్డు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. చేర్పులు, మార్పుల వంటివి ఉంటే కూడా అప్లికేషన్ చేసుకోవచ్చని సంబంధిత చర్యలనూ వెంటనే చేపడుతామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ ను కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, సీవీఆర్ శ్రీనివాస్, వెగినాటి మాధవరావు, కూరాకుల గోపీ, మానుకొండ రవికిరణ్, స్వేచ్ఛ సాగర్, సుభాన్, మధుసూదన్, పీటీఐ నాగేశ్వరరావు, ఉపేందర్, అర్షద్, కిరణ్, గణేష్, రవి, శరత్ తదితరులు ఉన్నారు.

## బీజేఎంసీలో పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 19/ అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర వెల్లడించారు. అందులో భాగంగా బుధవారం పరీక్షా కేంద్రాల వద్ద ఫర్నిచర్లు, కాంపౌండ్ వాల్స్, విద్యుత్, తాగునీరు, సీసీ కెమెరాలు, మరుగుదొడ్ల సమస్యలను పరిశీలించారు. ప్రధానంగా కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్, భవాని మోడల్ స్కూల్, గౌతమ్ మోడల్ స్కూల్, ఎస్ఎంపి మోడల్ స్కూల్, ఎల్ఎన్ఆర్ కాన్సెప్ట్ స్కూళ్లలో ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్ మాట్లాడుతూ.. స్థానికంగా పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలో అన్ని పాఠశాల కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు ఏ ఇబ్బందులు ఎదురైనా వెంటనే సిబ్బందికి తెలియజేయాలని పరిష్కారానికి అందుబాటులో ఉంటామన్నారు.

## బాధ్యులపై చట్టరీత్యా చర్యలు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ / ఏదులాపురం మున్సిపాలిటీ: ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామానికి చెందిన పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిరణ్ కుమార్ పై దాడి చేసిన బీఆర్ఎస్ గుండాలను చట్టరీత్యా శిక్షిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కిరణ్ ను మంత్రి పొంగులేటి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఎదురుపడి కాంగ్రెస్ పార్టీని ఢీకొనే సత్తా లేక వెనుక నుంచి తమ పార్టీ నాయకుల పై కొంతమంది ప్రతిపక్ష నాయకులు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. అదేవిధంగా మంగళగూడెంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోజడ్ల శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన కుమారుడు బొజడ్ల రవికుమార్ ని ఓదార్చారు. పార్టీ తరుపున అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎం.వి. పాలెం లో జరిగిన ఓ పుట్టిన రోజు వేడుకకు హాజరయ్యారు. అంతకుముందు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండాలో ఇటీవల మృతి చెందిన ధరావత్ కిషోర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.లి

## మందకృష్ణ మాదిగ పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనీయం

**ఎమ్మార్పీఎస్ నాయకులు పుట్ల గారి గణేష్, పెద్దపులి కృష్ణలు**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 19/ అక్షరం న్యూస్ :

ఎస్సీ వర్గీకరణలో మందకృష్ణ మాదిగ చూపిన చొరవ నేటి యువతకు ఆదర్శమని ఎమ్మార్పీఎస్ నాయకులు పుట్ల గారి గణేష్, పెద్దపులి కృష్ణలు అన్నారు. మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణకు చట్టబద్ధత వచ్చిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం నేడు ఫలించడంతో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మాదిగలు వెనుకబడి పోతున్నారని, ఇది గుర్తించిన మందకృష్ణ మాదిగ ఏళ్ల తరబడి పోరాడి అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రామేశ్వరం నరసింహ, నరేందర్, పెద్దపులి శంకర్, లింగంపల్లి దేవదాస్, డప్పు రాకేష్, హెచ్ బిక్షపతి, సి గోపాల్, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిబాబా మందిరం 25వ వార్షికోత్సవము సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)

ఖమ్మం సారధినగర్ శ్రీ సాయి జ్ఞాన మందిరం

25వ వార్షికోత్సవము సందర్భముగా బాబా వారికీ ప్రత్యేక పూజాలు , కాకడ హారతి , పంచామృతాభిషేకము అనంతరం అలంకరణ , సాయి ఏకనామ సంకీర్తన , సహస్ర నామార్చన , మధ్యాహ్న హారతి అనంతరం 48వ డివిజన్ పట్టణ కార్యవర్గ సభ్యులు అల్లె సాయి కిరణ్ - రూపాదేవి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ పూనకొల్లు నిరజ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు సాధు రమేష్ రెడ్డి , పాల్గొని ప్రారంభించారు . సుమారుగా 2000 నుండి 3000 మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు .ఈ సందర్భంగా వచ్చిన అతిథులను శాలువాల తో సత్కరించారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొజడ్ల సత్యనారాయణ,కార్పొరేటర్ కన్నెం లక్ష్మీ ప్రసన్న మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య మాజీ వైస్ చైర్మన్ కంకిపాడు శ్రీనివాస్ బాణాల లక్ష్మణ్ మేచినేని రామకృష్ణ శ్రీనివాస్ నాయక్ జహీర్ శివ సారంగపాణి బాలాజీ తదితరులు పాల్గొన్నారు .

## బోజడ్ల శ్రీనివాసరావు కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్: మండలంలోని మంగళగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోజడ్ల శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం రాత్రి పరామర్శించారు. ఆయన కుమారుడు బొజడ్ల రవికుమార్ ని , అతని భార్యను కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ తరుపున అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీకి బోజడ్ల శ్రీనివాసరావు చేసిన సేవలను మంత్రి కొనియాడారు.

## పరీక్షా సామాగ్రి ని అందజేసిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /మార్చి 19 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పరీక్షా సామాగ్రిని అందజేశారు.బుధవారం అన్నారుగూడెం ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గిరిజారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. దామోదర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై పరీక్షా సామాగ్రి అందజేసారు.

ఖమ్మం జిల్లా విద్యారంగంలొ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివని, ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ట్రస్ట్ చేయూత అందిస్తుందని దామోదర ప్రసాద్ తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శారదాదేవి, మురళీకృష్ణ, స్వరాజ్యలక్ష్మి, రత్నకుమారి, రామకృష్ణ స్వామి, లాల్సయ్యద్, ఇమ్మాన్యుల్ రాజు, రామారావు, గోపాలరావు, వింధ్యాధర, శ్రీదేవి, రాములు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహా ప్రస్థానం...మహాద్భుతం...





- ఖమ్మం సత్తుపల్లి లో మోడల్ వైకుంఠధామాలు ..
- సూర్యాపేట నల్గొండ మోడల్ గా తీసుకోవాలి..
- జిల్లా కలెక్టర్, కమిషనర్లకు మంత్రి తుమ్మల ఆదేశం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)

మనిషి మరణించిన తర్వాత చివరి మజిలీ

మహా "ప్రస్థానం" మహా అద్భుతంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు అధికారుల ఆదేశించారు. బుధవారం హైదరాబాదులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైకుంఠధామాల నిర్మాణాలపై సమక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం సత్తుపల్లిలల్లో మోడల్ వైకుంఠ దామాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అగస్త్య, సత్తుపల్లి కమిషనర్ నరసింహ ఆదేశించారు. మనిషి పుట్టుకతో పాటు చివరి మజిలీ సైతం సక్రమంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం తలంచిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం ఖమ్మం సత్తుపల్లి కేంద్రాలలో వైకుంఠధామాలను అద్భుతంగా నిర్మాణం చేసి రాష్ట్రానికి రోల్ మోడల్ గా నిలపాలన్నారు.

ఈ మేరకు కన్సల్టెన్సీ కంపెనీ ప్రతినిధులు మోడల్ వైకుంఠధామాల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వాటిని పరిశీలించిన మంత్రి తుమ్మల సూర్యపేట నల్గొండలో వైకుంఠధామాలను మోడల్గా తీసుకొని ఆ ప్రకారం నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్య లేకుండా భూ కేటాయింపు, నిధులు విడుదల చేసేలా కలెక్టర్ ను



ఆదేశించారు. మోడల్ వైకుంఠధామాలతో అన్ని మతాలకు సమ ప్రాధాన్యంతో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైకుంఠధామాలలో ఇలాంటి సౌకర్యాలు లేకుండా పచ్చదనం పరిశుభ్రత ఉట్టిపడేలా అత్యాధునిక హంగులతో భూలోక స్వర్గాలను తలపించేలా నిర్మాణం చేపట్టాలన్నారు. అందంగా రూపుదిద్దాలని మంత్రి తుమ్మల కన్సల్టెన్సీలను ఆదేశించారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి ....







**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**స్వాతంత్ర్యం సమరయోధుల పోరాట ఫలితంగానే ప్రజాస్వామ్యం లభించింది.**

**మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశం..**

**కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 19 (అక్షరంన్యూస్)

ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమే పార్లమెంట్ వ్యవస్థ అన్నారు. ప్రస్తుతం మన

దగ్గర ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ దాదాపు 150 సంవత్సరాలకు పైగా చేసిన పోరాట ఫలితంగా వచ్చిందని, దాదాపు 5 నుంచి 6 కోట్ల మంది ప్రాణాలను అర్పించి స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు.

దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు నిస్వార్ధంగా కృషి చేసిన భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లప్పుడూ గుర్తుంచుకొని మనస్సులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశమేనని అన్నారు. జీవన విధానంలో యవ్వనం చాలా ముఖ్యమైనదని, గత జనరేషన్ కంటే ప్రస్తుత యువతకు జ్ఞానాన్ని పెంచుకునేందుకు మంచి అవకాశం లభించిందని అన్నారు. మనకు ఉన్న పరిజ్ఞానాన్ని మంచి మార్గాల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న చదువు, సంపదను ఉపయోగించి సమాజంలో మరో నలుగురికి సహాయం చేయాలని అన్నారు.

మనం మాట్లాడే అంశాలను తప్పనిసరిగా పాటించాలని, వాస్తవాలను మాట్లాడటం నేర్చుకుంటేనే సమాజంలో మనకు విలువ ఉంటుందని అన్నారు. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో కూడా నేడు అధికంగా వివక్ష ఉంటుందని అన్నారు. అమెరికాలో నేటికి నల్ల జాతీయులకు హక్కులు లభించడం లేదని, మన భారతదేశంలో మాత్రమే అందరికీ సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు.

విభిన్నమైన సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, పరిస్థితులు ఉన్నప్పటికీ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ నేడు దృఢంగా ప్రపంచం ముందు నిలబడిందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఆలోచనలు, దేశం పట్ల వారి నిబద్దత, వివిధ రంగాలలో వారు రూపొందించే పాలసీలను అర్థం చేసుకొని ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలకు భద్రత, మౌళిక వసతులు కల్పన, అభివృద్ధి చర్యలు వంటి అంశాలపై చర్చలు జరగాలని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల అఫిడవిట్, క్రిమినల్ కేసులు, ఆస్తుల వివరాలను ఆన్ లైన్ లో పెట్టడం జరుగుతుందని, యువత వీటిని తప్పని సరిగా పరిశీలించి తమ నాయకున్ని ఎంపిక చేయాలని అన్నారు.

దేశంలో మనం కోరుకున్న మార్పు సాధ్యం కావాలంటే మనం ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రాణాలు పణంగా పెట్టి ప్రజాస్వామ్యం తెచ్చుకున్నామని, ఇటువంటి దేశాన్ని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు. మనం నమ్మిన సిద్ధాంతం ఇతరులతో చర్చించాలని అన్నారు. వాస్తవాలకు అనుగుణంగా అభిప్రాయాలలో మార్పు తెచ్చుకోవాలని అన్నారు. జీవితంలో మనం ఇతరుల కోసం ఏం చేస్తామనే దానిపై మనకు విలువ ఉంటుందని అన్నారు. ప్రపంచానికే మార్గదర్శకంగా ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో భారతదేశం ముందుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణారావు, శ్రీ కవితా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ కోట అప్పి రెడ్డి, జిల్లా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ రావు, ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వనజ, ఎన్.వై.కె. కో ఆర్డినేటర్ భాను చందర్, జ్యూరీ మెంబర్ లు ఆర్. సీతారామారావు, కొండపల్లి శ్రీరామ్, పి దినేష్, డాక్టర్ కె. రవి కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి , చిత్రపటానికి పాలాభిషేకం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 19 (అక్షరంన్యూస్)

బీసీ 42%రిజర్వేషన్ బిల్లును,ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభ లో ఆమోదించిన ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు..

బిల్లుల ఆమోదంపై తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ ఆధ్వర్యంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అందరూ ముఖ్య అతిథులుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. మిఠాయిలను పంపిణీ చేశారు. తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బీసీ 42% రిజర్వేషన్ ను మరియు ఎస్సీ వర్గీకరణ ఆమోదింపజేయడం పట్ల తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.ఇది చరిత్రలోనే నిలిచిపోయే ఘట్టం అని వారు పేర్కొన్నారు.రాహుల్ గాంధీ సూచనల మేరకు బిల్లును శాసనసభలో ప్రవేశ పెట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ పెద్దలు చెప్పడం జరిగింది. బిల్లును ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శాసనసభలో ఆమోదింపజేసిన వారందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు. తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులుకటిక కిరణ్ కుమార్, ఎర్రి కృష్ణారావు, బీసీ నాయకులు కెవి వెంకటేశ్వరరావు,బుజ్జిబాబు, ఎక్కిరాల నాగేశ్వరరావు, ఎస్ కె జమాల్, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



ఓదెల/పెద్దపల్లి మార్చి 19(అక్షరం న్యూస్)

బీసీ కులగణన మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినసందర్భంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపిన ఓదెల మండల కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీరణకు చట్టబద్ధత మరియు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అలాగే మంత్రివర్గానికి బుధవారం కృతజ్ఞతలు తెలిపిన అనంతరం బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి నాయకులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ చీకట్ల ముండయ్య పడాల రాజు ఆకుల మహేందర్ బోడ కుంటి చిన్నస్వామి బోడ కుంటి శంకర్ బైరి రవి గౌడ్. గోపు నారాయణరెడ్డి అంబాల కొమురయ్య రెడ్డి రజనీకాంత్ నాగపురి రవి గౌడ్ చింతం కుమారస్వామి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా నూతన బిజెపి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నెల్లూరు కోటేశ్వరరావు ని కలిసిన... తల్లాడ మండల బిజెపి పార్టీ నాయకులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ19 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా నూతన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నెల్లూరు కోటేశ్వరరావు ని కలిసిన తల్లాడ మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి కృష్ణ. ఆధ్వర్యంలో ఆయనకు పుష్పగుచ్చం అందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఆపతి వెంకట రామారావు,సుదర్శన్ మిశ్రా, గాదె కృష్ణారావు, దార్ల శంకర్ గౌడ్ ,పెరిక కిరణ్ కుమార్, చల్లా నరేష్, సమ్మెట రాంబాబు, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏ. ఐ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం



ఓదెల/ పెద్దపల్లి మార్చి 19(అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ల్యాబ్ లను ప్రభుత్వ పాఠశాలల లో ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ఓదెల మండలం లోని కొలనూరు ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల లను ఎంపిక చేసారు. ఈ కంప్యూటర్ ల్యాబ్ ను ఓదెల మండల విద్యాధికారి వై. రమేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో కొలనూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్. యేసుదాస్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం కే. లక్ష్మనస్వామి ఏ ఏ పి సి చైర్మన్ మాటూరి సుమలత గారు, రెండు పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చిత్రోదయం

## చిరంజీవికి ముద్దు ఇచ్చిన అభిమాని



తరాలు మారిన మెగాస్టార్ క్రేజ్ ఏమాత్రం తగ్గదు. ఆయన సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతూనే ఉంటాయి. మెగాస్టార్ చిరంజీవి జర్నీ దాదాపు ఐదు దశాబ్దాలుగా సాగుతుంది. చిరంజీవి 1978లో నటుడిగా మారారు. పునాదిరాళు చిత్రంలో నటించి నటుడిగా మారిన చిరంజీవి ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. మెగాస్టార్‌గా ఇండస్ట్రీని ఏలుతున్నారు. ఇప్పటికీ చిరంజీవి యువకులకి పోటీగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. ఇక ఆయన అభిమాన గణం రోజు రోజుకి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఆయనకి మన ఇండియాలోనే కాదు విదేశాలలోను భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అమెరికాలో ఉన్న డాక్టర్ ఇస్మాయిల్ సుహైల్ పెనుకొండ మెగాస్టార్ చిరంజీవికి డై హార్డ్ ఫ్యాన్ కాగా, ఆయన తన టెస్లా కారుకు 'మెగాస్టార్' అని వచ్చేలా నంబర్ ప్లేట్ వేయించుకున్నాడు. టోటల్ టెక్సాస్ లో చూస్తే ఈ నంబర్ ప్లేట్ ఉన్న కారు ఇదొక్కటే ఉంటుంది. మనోడు చిరంజీవిపై ఎప్పటికప్పుడు తన అభిమానం చూపిస్తూ ఉంటారు. ఇక చిరంజీవి రీసెంట్‌గా యూకే పార్లమెంట్‌లో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకోవడానికి లండన్ వెళ్లారు. ఆయన హీత్రూ విమానాశ్రయంలో దిగగానే, అభిమానులు, తెలుగు ప్రవాసులు చిరుకి ఘన స్వాగతం పలికేందుకు అక్కడికి భారీగా చేరుకున్నారు. అయితే ఒక మహిళా అభిమాని చిరంజీవి బుగ్గపై ముద్దు పెట్టుకోవడం ద్వారా తన అభిమానాన్ని చాటుకుంది.. ఇప్పుడు ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిరంజీవిని ముద్దు పెట్టుకున్న మహిళ కుమారుడు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "చిన్నప్పుడు, నేను చిరంజీవిని కలవాలని పట్టుబట్టేవాడిని. ఈరోజు, నా తల్లిని అతనిని కలవడానికి తీసుకెళ్లాను" అని రాసుకొచ్చారు. ఈ పిక్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. అయితే మహిళా అభిమాని ముద్దు పెడుతున్న సమయంలో చిరు చిన్న చిరునవ్వు నవ్వడం ఫొటోలో గమనించవచ్చు. ఇక బుధవారం సాయంత్రం చిరంజీవిని యూకే పార్లమెంట్‌లో జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించనున్నారు. నాలుగు దశాబ్దాలుగా సినిమా, సామాజిక సేవకు ఆయన చేసిన కృషికి గాను ఆయనకి ఈ గుర్తింపు దక్కింది.

## ఆ సినిమా ఇంకా బలంగా ఉంటే చేస్తా : షాలినీ పాండే



'అర్జున్‌రెడ్డి' సినిమాలో కథానాయిక షాలినీ పాండే పోషించిన 'ప్రీతి' పాత్రను ఇష్టపడని ప్రేక్షకుడు ఉండడు. ఓ విధంగా ఆ సినిమా విజయంలో ఆ పాత్ర ప్రభావం చాలా ఉంది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి పాత్ర షాలినీకి రాలేదనే చెప్పాలి. అయితే.. రీసెంట్‌గా ఆమె 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌లో నటించారు. ఆ సిరీస్ ఓటీటీలో పెద్ద హిట్. అందులో బలమైన మహిళగా కనిపించి, ప్రశంసలందుకుం టున్నది షాలినీ పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంట ర్వ్యూలో 'మరో సారి 'అర్జున్‌రెడ్డి' లాంటి సినిమాలో ప్రీతి తరహా పాత్ర చేయాల్సివస్తే చేస్తారా?' అని ఓ విలేకరి అడగ్గా.. 'నేను కెరీర్ ప్రారంభించిన తొలి నాళ్లలో చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ పాత్ర గురించి ఆలో చిస్తే అమాయకంగా అనిపిస్తుం ది. ఆ పాత్రను ఇంకాస్త బలంగా రాయొచ్చేమో అనుకుంటు న్నా. మరోసారి ఆ తరహా పాత్ర వస్తే చేయనని చెప్పను కానీ.. దర్శకు డితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అప్పుడు చేస్తా. అంతే కాదు, అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి ఇం కాస్త భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తా.' అంటూ చెప్పుకొచ్చింది షాలినీ పాండే.



# ఆ హీరోను దత్తత తీసుకున్న ఏఎన్నార్?

టాలీవుడ్ ఇండస్ట్రీలో అక్కినేని ఫ్యామిలీకి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. టాలీవుడ్ ఇండస్ట్రీని చెన్నై నుండి హైదరాబాద్‌కి తీసుకురావడానికి ఏఎన్ఆర్ పాత్ర ఎంతో ఉంది. టాలీవుడ్‌కి ఎన్టీఆర్, ఏఎన్ఆర్ రెండు కళ్లుగా చెప్పవచ్చు. అయితే అక్కినేని నాగేశ్వరరావు ఫ్యామిలీకి సంబంధించి నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తుంటాయి. అక్కినేని నాగేశ్వరరావుకు నాగార్జున కాకుండా ఇంకో కొడుకు, ముగ్గురు కూతుళ్లు ఉన్న విషయం తెలిసిందే. అయితే అక్కినేని నాగేశ్వరావు మరో హీరోని దత్తత తీసుకున్న విషయాన్ని శ్రీదేవి డ్రామా కంపెనీలో ఓ హీరో ప్రకటించాడు. ఇంతకు ఆ హీరో ఎవరు అనే కదా మీ డౌట్. అతను మరవరో కాదు అక్కినేని నాగేశ్వరరావు మనవడు, హీరో సుమంత్. అక్కినేని నాగేశ్వరరావు పెద్ద కూతురు సత్యవతి %-% యార్లగడ్డ సురేంద్రల కొడుకు సుమంత్ యార్లగడ్డ కాగా, సుమంత్ ని అక్కినేని నాగేశ్వరరావు దత్తత తీసుకున్న విషయాన్ని సుమంత్.. శ్రీదేవి డ్రామా కంపెనీ షోలో రివీల్ చేసి అందరికి పెద్ద షాక్ ఇచ్చాడు. తాజా ఎపిసోడ్‌కి సుమంత్ గెస్ట్ గా వచ్చారు. ఇందుకు సంబంధించిన ప్రోమో రిలీజ్ కాగా, ఈ షోలో ఫాదర్స్ గురించి ప్రస్తావన రాగా సుమంత్ మాట్లాడుతూ.. నాకు ఇద్దరు ఫాదర్స్ ఉన్నారు. నా బర్త్ ఫాదర్ సురేంద్ర కాగా, మా తాత గారు అక్కినేని నాగేశ్వర రావు గారు నన్ను దత్తత తీసుకున్నారు అని అన్నారు. ప్రాక్టికల్ గా అయితే ఆయనే నా ఫాదర్ అని తెలిపారు. ఇప్పుడు ఈ విషయం తెలియడంతో అందరు ఆశ్చర్యపోతున్నారు. కొడుకులు, కూతుళ్లు ఉన్నా సుమంత్ ని నాగేశ్వరరావు దత్తత తీసుకోవడం గొప్ప విషయం అంటూ కొందరు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. అసలు ఈ విషయంపై పూర్తి క్లారిటీ రావాలంటే ఫుల్ ఎపిసోడ్ ప్రసారం అయ్యే వరకు వేచి చూడాల్సిందే. కాగా, అక్కినేని హీరో సుమంత్.. టాలీవుడ్ సినీ పరిశ్రమలో పలు చిత్రాలు చేసి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. హీరోగా ఒకప్పుడు స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకొని, ఆ తర్వాత వరుస ఫ్లాప్ లు.. ఎదురవడంతో క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలు.. చేస్తూ కెరియర్ ను ముందుకు తీసుకెళుతున్నారు. సుమంత్ ప్రేమకథ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇవ్వగా ఆ తర్వాత యువకుడు, సత్యం, గౌరీ, గోదావరి, మధుమాసం, గోల్కొండ హై స్కూల్, మళ్ళీ రావా.. వంటి సూపర్ హిట్ చిత్రాలు కూడా చేశాడు.



# స్టార్ హీరో ప్రేమలో పడ్డ నిధిఅగర్వాల్

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది పెళ్లి చేసుకొని కొత్త జీవితాలను ప్రారంభిస్తున్నారు. అలాగే కొంతమంది లవ్ ఎఫర్స్ తో వార్తల్లో నిలుస్తున్నారు. చాలా మంది ముద్దుగుమ్మలు ప్రేమలో తేలిపోతున్నారు. కొంతమంది బిజినెస్ మ్యాన్స్ తో ప్రేమాయణం సాగిస్తుంటే మరికొంతమంది మాత్రంతోటి నటులతో ప్రేమలో తేలిపోతున్నారు. అలాగే ఇప్పుడు ఓ క్రేజీ బ్యూటీ స్టార్ హీరోతో ప్రేమలో పడ్డట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో స్టార్ డమ్ అందుకుంటున్న ఈ బ్యూటీ.. అప్పుడే హీరోతో ప్రేమలో పడటంతో అది కూడా ఓ సీనియర్ హీరోతో ప్రేమాయణం సాగించడంతో అభిమానులు కాస్త నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అమ్మడి కెరీర్ ఖతమ్ అవుతుందని కొందరు నెటిజన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకూ ఆ యంగ్ బ్యూటీ ఎవరు.? ఆమె ప్రేమించిన సీనియర్ హీరో ఎవరు.? అనేది చూద్దాం. తెలుగులో ఎంతో మంది హాట్ బ్యూటీలు ఉన్నారు. ప్రస్తుతం దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్స్ వారిలో నిధి అగర్వాల్ ఒకరు. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చింది ఈ వయ్యారి భామ. ఈ ముద్దుగుమ్మ తన అందంతో కుర్రకారును కట్టిపడేసింది. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది నిధి. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత అక్కినేని అఖిల్ తో మజ్ను అనే సినిమా చేసింది. ఆ సినిమా కూడా నిరాశపరిచింది. దాంతో ఈ బ్యూటీకి ఇక అవకాశాలు రావడం కష్టమే అని అనుకున్నారు అంతా.. ఆతర్వాత డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. ఇక ఈ సినిమాలో నటనతో పాటు గ్లామర్ పరంగాను ఆకట్టుకుంది. డబుల్ ఇస్మార్ట్ సినిమాలో నిధి అందాలకు కుర్రకారు



ఫిదా అయ్యారు. ఈ సినిమా హిట్ అయినా కూడా నిధికి అంతగా ఆఫర్స్ రాలేదు.

మహేష్ బాబు ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరో అశోక్ గల్లా నటించిన హీరో అనే సినిమా చేసింది. ఇక ఇప్పుడు ఈ భామ వరుసగా రెండు భారీ సినిమాలు చేస్తోంది. కెరీర్ ఖతం అయ్యింది అని అనుకునేలోగా ఇద్దరూ బడా స్టార్స్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. నిధి అగర్వాల్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరిహరవీరమల్లు సినిమాలో హీరోయిన్ గా చేస్తోంది. అలాగే ప్రభాస్ మారుతి దర్శకత్వంలో వస్తున్న రాజా సాబ్ సినిమాలోనూ నటిస్తుంది. అయితే నిధి అగర్వాల్



తమిళ్ హీరో శింబుతో ప్రేమలో పడిందని ఆమధ్య వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అప్పట్లో నిధి ఆ రూమర్స్ ను కొట్టిపారేసింది. ఇప్పుడు మరోసారి నిధి శింబు ప్రేమాయణం గురించి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవలే టి నగర్‌లోని శింబు ఇంటికి మకాం మార్చినట్టు సమాచారం. ప్రస్తుతం ఇరు కుటుంబాలను ఒప్పించే పనిలో ఉన్నారట. త్వరలోనే వీరి పెళ్ళికి గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. శింబు గతంలో ఇద్దరు ముగ్గురు హీరోయిన్స్ తో లవ్ ఎఫర్స్ నడిపిన విషయం తెలిసిందే.. అయితే శింబుని పెళ్లి చేసుకుంటే కెరీర్ క్లోజ్ అవుతుందని కొందరు ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 13 స్టేడియాల్లో ఐపీఎల్ ఓపెనింగ్ సెలబ్రేషన్స్

**కొత్తగా ప్లాన్ చేస్తున్న బీసీసీఐ**

2025 ఐపీఎల్‌కు మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్?కతా– బెంగళూరు మ్యాచ్?తో ఈ మెగా లీగ్?కు తెర లేవనుంది. దీంతో బీసీసీఐ ఇప్పటికే ఈ టోర్నీ ఏర్పాట్లను చకచకా చేసేస్తోంది. ఈ క్రమంలోనే ఈసారి కూడా ఓపెనింగ్ సెర్మనీని బీసీసీఐ గ్రాండ్?గా ప్లాన్ చేస్తోంది. మ్యూజిక్ కాన్సర్ట్, డ్యాన్స్ ఈవెంట్? ఉండనున్నాయి. ఈ ఈవెంట్?లో బాలీవుడ్?కు చెందిన ప్రముఖ తారలు హాజరై సందడి చేయనున్నారు. ఈసారి టోర్నీకి మొత్తం 13 స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అయితే ప్రతీ ఏడాది టోర్నీలో తొలి మ్యాచ్?కు మాత్రమే ఓపెనింగ్? సెర్మనీ ఉంటుంది. కానీ, ఈసారి టోర్నీకి వేదిక కానున్న అన్ని స్టేడియాల్లో ఓపెనింగ్ సెర్మనీ నిర్వహించాలని బోర్డు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా స్టేడియాల్లో జరగనున్న తొలి మ్యాచ్?లో ఈవెంట్? ఉంటుందని తెలిసింది. ఓపెనింగ్ మ్యాచ్?కే కాకుండా ప్రతీ స్టేడియంలో ప్రేక్షకులు ఈ అనుభూతి పొందేందుకే ఈ నిర్ణయ తీసుకోనున్నట్లు సమాచారం. 'మార్చి 22న కోల్?కతా వేదికగా కేకేఆర్– ఆర్సీబీ మ్యాచ్?తో టోర్నీ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్?కు ఓపెనింగ్ సెర్మనీ ఉంటుంది. ఈ ఈవెంట్?కు బాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొని సందడి చేయనున్నారు. ఈసారి ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇచ్చేందుకు ప్రతీ స్టేడియంలో జరగనున్న తొలి మ్యాచ్?లో ఈవెంట్ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ టోర్నీకి ఆతిథ్యమివ్వనున్న అన్ని స్టేడియాల్లో ఈ ఈవెంట్?లు ఉంటాయి.

# వరుస సినిమాలలో దూసుకెళ్తున్న మీనాక్షిచౌదరి



మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది.హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది. ఇక సోషల్ మీడియా ఈ బ్యూటీ పంచుకునే ఫోటోలు కుర్రాళ్లను తెగ కవ్విస్తున్నాయి. ఇలాంటి లవర్ మనకు రావాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. తన అందంతో అంతలా నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.

# శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకున్న మోహన్‌లాల్



భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామిని మలయాళ స్టార్ నటుడు మోహన్ లాల్ దర్శించుకున్నాడు. మాల ధరించిన లల్లెట్టన్ ఇరుముడి కట్టుకుని కాలినడకలో అయ్యప్ప దర్శనంకి వచ్చాడు. ఆలయంకి చేరుకున్న మోహన్‌లాల్ 18 మెట్లు ఎక్కి ఆ మణికంఠుడిని దర్శించుకున్నాడు. ఇక మోహన్ లాల్ రాకతో ఆలయ అధికారులు అతడికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మోహన్ లాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్. మలయాళంలో 2019లో విడుదలై సూపర్ హిట్ అందుకున్న సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా హిట్టు అవ్వాలని కోరుకుంటూ మెహన్ లాల్ అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు తెలుస్తుంది.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రభుదేవ



కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్, దర్శకుడు ప్రభుదేవా దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ప్రభుదేవాకు టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో శేష వస్త్రంతో సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. ఆలయం వెలుపల ప్రభు దేవాను చూసేందుకు భక్తులు ఉత్సాహం చూపించారు. ఫొటోలు, సెల్ఫీల కోసం ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

# క్రీడోదయం

# మందకొడిగా సాగుతున్న టికెట్ల విక్రయాలు

### విశాఖలో ఢిల్లీ-లక్నో మ్యాచ్ అమ్ముడుపోని టికెట్లు



ఐపీఎల్ మ్యాచ్‌లపై క్రికెట్ అభిమానులకు ఆసక్తి తగ్గింది. ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు ఊపందుకోవడం లేదు. సాధారణంగా క్రికెట్ మ్యాచ్ అంటే టికెట్లు హాట్ కేకుల్లో అమ్ముడవుతుంటాయి. ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. మరో ఆరు రోజుల్లో మ్యాచ్ జరగాల్సి ఉన్నా టికెట్ల విక్రయాలు మందకొడిగా సాగుతున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. మొదటి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ మధ్య జరగనుంది. దేశవ్యాప్తంగా మొత్తం 13 నగరాల్లో ఐపీఎల్ మ్యాచ్‌లు జరగనుండగా అందులో విశాఖపట్నం ఒకటి. విశాఖపట్నంను రెండవ హెూం టౌన్‌గా ఎంచుకోవడంతో ఢిల్లీ కేపిటల్స్ జట్టు తన తొలి మ్యాచ్ విశాఖపట్నంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో ఆడనుంది. విశాఖపట్నంలో ఢిల్లీ కేపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్ మార్చ్ 24వ తేదీన ఉంది. విశాఖలోని ఏసీఏ-వీడీఏసీ ఇంటర్నేషనల్ క్రికెట్ మైదానంలో ఈ మ్యాచ్ జరగనుంది. తిరిగి మార్చ్ 30వ తేదీన ఢిల్లీ కేపిటల్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ ఉంది. వాస్తవానికి ఢిల్లీ కేపిటల్స్ జట్టు విశాఖపట్నంను హెూం స్టేడియంగా ఎంచుకోవడానికి కారణం ఉంది. ఆ జట్టు యాజమాన్యంలో ఒకరు విశాఖపట్నంకు చెందిన వ్యక్తి. అందుకే ఈ జట్టు హెూం స్టేడియంలుగా ఢిల్లీ, విశాఖపట్నం నగరాల్ని ఎంచుకుంది. మార్చ్ 24న జరిగే ఢిల్లీ కేపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయిట్స్ మ్యాచ్ టికెట్ విక్రయాలను మొన్న శుక్రవారం సాయంత్రం 4 గంటలకు విడుదల చేశారు. కానీ ఎందుకో తెలియదు కానీ జనాదరణ లేదు. ఆన్‌లైన్‌లో ఆశించిన స్థాయిలో టికెట్లు విక్రయం కాలేదు. టికెట్లు విడుదల చేసి 4 రోజులు అవుతున్నా అభిమానులు ఆసక్తి చూపించడం లేదు. మ్యాచ్ గురించి, టికెట్ల ఆన్‌లైన్ విక్రయాలు గురించి ఏసీఏ తగిన ప్రచారం చేయకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. విశాఖలో జరిగే మ్యాచ్‌లకు సరైన ప్రచారం లేకపోవడం, నిర్వహణ లోపం ప్రధాన కారణాలుగా తెలుస్తున్నాయి. మార్చ్ 24 తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు ఢిల్లీ కేపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్ జరగనుంది. గతంలో ఢిల్లీ కేపిటల్స్ ఇక్కడ ఆడిన రెండు మ్యాచ్‌లు, సీఎస్కే వర్సెస్ కేకేఆర్ మ్యాచ్‌లకు ఆదరణ గట్టిగా లభించింది. మొత్తానికి విశాఖపట్నం మ్యాచ్ నిర్వహణ అట్టర్ ప్లాప్ అని తెలుస్తోంది. అమ్ముడుపోని టికెట్లతో బీసీసీఐ తల పట్టుకుందట.

# చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు మంజూరు!



ముంబై టీమిండియా క్రికెటర్ యుజువేంద్ర చాహల్, ధనశ్రీ వర్మలు విడాకులు తీసుకోవడం కన్మామ్ అయింది. గత కొన్ని నెలలుగా వీరి విడాకులపై సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ క్రమంలో చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకుంటున్నారని తేలిపోయింది. ముంబై ఫ్యామిలీ కోర్టును వీరి విడాకుల అంశంపై తేల్చాలని బాంబే హైకోర్టు సూచించింది. క్రికెటర్ చాహల్, ధనశ్రీ వర్మ రెండున్నరేళ్ల నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%దీ% కింద పరస్పర అంగీకారంతో విడాకులు మంజూరు చేయాలని వీరు ముంబై ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఫిబ్రవరి 5, 2025న చాహల్, ధనశ్రీ వర్మ విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కారు. అయితే తమకు ఆరు నెలల గడువు వద్దని, ఇద్దరం పరస్పర అంగీకారంతోనే విడిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లు ఫ్యామిలీ కోర్టుకు తెలిపారు. డిసెంబర్ 2020లో కరోనా సమయంలో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. భేదాభిప్రాయాలు రావడం, తమ దారులు ఒకటి కాదని భావించిన ఈ జంట దాదాపు రెండున్నరేళ్లు నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. తమ దారులు వేరని, విడాకులు కావాలని ముంబై ఫ్యామిలీ కోర్టును ఫిబ్రవరిలో ఆశ్రయించారు. విడాకుల సందర్భంగా భార్య ధనశ్రీ వర్మకు చాహల్ రూ. 4.75 కోట్లు భరణంగా ఇవ్వాలని కోర్టు నిర్ణయించగా క్రికెటర్ అంగీకరించాడు. ఇందులో ఇప్పటికే రూ.2.37 కోట్లు చెల్లించగా.. మిగిలిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. పరస్పర అంగీకారంతో విడిపోతున్నారని ఫ్యామిలీ కోర్టు వీరికి విడాకులు మంజూరు చేయనుంది. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%దీ% కింద విడాకుల కోసం నిర్దేశించిన 6 నెలల గడువును రద్దు చేయాలని కోరుతూ యుజ్వేంద్ర చాహల్, అతని భార్య ధనశ్రీ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు బాంబే హైకోర్టు బుధవారం అనుమతించింది. చాహల్ ఐపీఎల్ పాల్గొంటారనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రేపటిలోగా విడాకుల పిటిషన్ పై నిర్ణయం తీసుకోవాలని ఏకసభ్య ధర్మాసనం జడ్జి జస్టిస్ మాధవ్ జాందార్ ఫ్యామిలీ కోర్టుకు సూచించారు. ఇక సోషల్ మీడియాలో భార్యాభర్తలిద్దరూ చాహల్, ధనశ్రీ వర్మ ఒకరినొకరు అన్ ఫాలో చేసుకున్నారు. ధనశ్రీతో దిగిన ఫోటోలను చాహల్ ఇటీవల డిలీట్ చేయగా, ధనశ్రీ వర్మ మాత్రం కొన్ని ఫోటోలను తన సోషల్ ఖాతాల్లో ఉంచింది. వీరు విడాకుల కోసం అప్లై చేసుకున్నారని, త్వరలోనే ప్రకటన చేస్తారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో వీరు విడాకులు తీసుకునేందుకు కోర్టును ఆశ్రయించడంతో విషయం కన్ఫామ్ అయింది. ఇక ఐపీఎల్‌లో చాహల్ పంజాబ్ కింగ్స్ తరపున బరిలోకి దిగనున్నాడు. రూ.18 కోట్లతో పంజాబ్ మేనేజ మెంట్ గత ఏడాది చివర్లో జరిగిన మేగా వేలంలో చాహల్ ను కొనుగోలు చేసింది. మార్చి 22 నుంచి ఐపీఎల్ తాజా ఎడిషన్ ప్రారంభమవుతుంది.

# ఐపీఎల్లో అంపైర్‌గా తన్మయ్ శ్రీవాస్తవ



భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ.. సహచరుడు త్వరలో జరిగే ఐపీఎల్లో అంపైర్ గా బాధ్యతలు స్వీకరించనున్నాడు. నిజానికి 2008 అండర్-19 వన్డే ప్రపంచకప్ సాధనలో తను కీలకపాత్ర కూడా పోషించాడు. అతను మరెవరో కాదు.. తన్మయ్ శ్రీవాస్తవ. కోహ్లీతోపాటే అండర్-19 ప్రపంచకప్ ద్వారా అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ తర్వాత ఐపీఎల్లోకి అడుగు పెట్టాడు. కింగ్స్ లెవన్ పంజాబ్ (పంజాబ్ కింగ్స్), డెక్కన్ చార్జర్స్, కోచీ టస్కర్స్ కేరళ తరపున ప్రాతినిథ్యం వహించాడు. అయితే మెగాటోర్నీలో విఫలం కావడంతో తను మళ్లీ ఈ వైపుకు రాలేదు. అయితే డొమెస్టిక్ క్రికెట్లో యూపీ తరపున 90 మ్యాచ్ లు ఆడి, 4900కిపైగా పరుగులు సాధించాడు. ఇక తాజాగా ఐపీఎల్లో అంపైర్ గా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. తన్మయ్ అంపైర్ గా ఎంపికైన విషయాన్ని యూపీ క్రికెట్ సంఘం అధికారికంగా వెల్లడించింది. సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. నిజమైన, అంకితభావం గల క్రికెటర్ ఫీల్డును వదలడని, ఒక మార్గం కాకుంటే మరో మార్గం ద్వారా ఆటలోనే ఉంటాడని తన్మయ్ గురించి ప్రశంసిస్తూ యూపీసీఏ ట్వీట్ చేసింది. ఇక అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో తన్మయ్ హీరోలా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆ మ్యాచ్ లో వన్ డౌన్ లో బ్యాటింగ్ కు దిగి 46 పరుగులు చేశాడు. దీంతో భారత్ 159 పరుగులకు ఆలౌటైంది. ఆ తర్వాత బౌలర్లు సత్తా చాటారు. వర్షం కారణంగా కుదించిన మ్యాచ్ లో ప్రొటీస్ ను 25 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 102 పరుగులకు మాత్రమే పరిమితం చేశారు. దీంతో 12 పరుగులతో భారత్ విజయం సాధించింది. ఆ టోర్నీలో కెప్టెన్ గా వ్యవహరించిన కోహ్లీకి ఎనలేని గుర్తింపు వచ్చింది. దీంతో తను ఐపీఎల్లోకి ఆ తర్వాత భారత జట్టులోకి ఎంపికై, దిగ్గజ ప్లేయర్ గా గుర్తింపు పొందాడు. క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 మరో మూడు రోజుల్లో ప్రారంభమవనుంది. తొలి మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ .. ఈనెల 22న కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనుంది. తొలి మ్యాచ్ లోనే కోహ్లీ బరిలోకి దిగనుండటం విశేషం. అలాగే అదే రోజు కోల్ కతాలోనే ఐపీఎల్ ఆరంభ వేడుకలు జరగుతాయి. అలాగే ఆ తర్వాతి రోజు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబద్ తో , రాజస్థాన్ రాయల్స్ ఢీకొననుంది. అలాగే అదే రోజు సాయంత్రం జరిగే మ్యాచ్ లో చిరకాల ప్రత్యర్థులు చెన్నై సూపర్ కింగ్స్ తో ముంబై ఇండియన్స్ ఆడనుంది.

# పలు స్పాన్సర్ షిప్‌లపై బోర్డు చర్చ

### సిగరెట్, క్రిప్టో కరెన్సీల యాడ్స్ నిషేధం?!



ఐపీఎల్ ప్రారంభం మరో ఐదు రోజుల్లోకి వచ్చిన నేపథ్యంలో ఈనెల 20న బీసీసీఐ అపెక్స్ కమిటీ సమావేశం కానుంది. కోల్ కతాలో ఈ సమావేశం జరుగనున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ నేపథ్యంలో టోర్నీకి సంబంధించిన చర్చలు జరుపుతారని సమాచారం. ముఖ్యంగా లీగ్ సందర్భంగా సిగరెట్, క్రిప్టో కరెన్సీకి సంబంధించిన స్పాన్సర్ షిప్ పై చర్చించనట్లు తెలుస్తోంది. ఈనెల 22 నుంచి అధికారికంగా ఐపీఎల్ ప్రారంభమవుతుంది. డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే మ్యాచ్ తో మెగాటోర్నీ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశం కావడం ఆసక్తికరంగా మారింది. ఇక ప్రభుత్వ ఆదేశాల ప్రకారం లీగ్ లో వచ్చే కొన్ని యాడ్లపై కూడా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సిగరెట్ కన్సమ్షన్, మద్యపానం తదితర సరోగేట్ యాడ్లను ప్రసారం చేయకుండా చూడాలని బోర్డును కేంద్ర ఆరోగ్య శాఖ ఆదేశించిన నేపథ్యంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇక ఈ ఏడాది అక్టోబర్ లో మహిళా వన్డే ప్రపంచకప్ కు భారత్ ఆతిథ్యమిస్తోంది. అయితే ఈ టోర్నీకి సంబంధించిన వేదికలు, షెడ్యూలింగ్ ను ఏర్పాటు చేసేందుకు ఆర్గనైజింగ్ కమిటీనీ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈకమిటీ ద్వారా మెగా టోర్నీకి సంబంధించిన విధి విధానాల రూపకల్పన, కార్యాచరణను పూర్తి చేస్తారు. అలాగే ఈ ఏడాది వెస్టిండీస్, సౌతాఫ్రికాలతో టీమిండియా సొంత గడ్డపై ఆడనుంది. ఆ సిరీస్ లకు సంబంధించి వేదికల నిర్ణయం కూడా చర్చకు రానుంది. అలాగే షెడ్యూలింగ్ పై కూడా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముంది. బీసీసీఐ విధించిన పది పాయింట్ల ఫార్ములాలోని కుటుంబ సభ్యులపై ఆంక్షలను స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. విదేశీ పర్యటనలకు తమతోపాటు కుటుంబ సభ్యులను తీసుకెళ్తే బాగుంటుందని వ్యాఖ్యినించాడు. దీనికి లెజెండ్ కెప్టెన్ కపిల్ దేవ్ మద్దతునిచ్చాడు.

ఆటగాళ్లకు అటు జట్టుతోపాటు, ఇటు ఫ్యామిలీ కూడా ముఖ్యమేనని తెలిపాడు. రెండు అంశాల మధ్య సమన్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపాడు. తమ రోజుల్లో అటు ఆటతోపాటు ఇటు కుటుంబానికి సమ ప్రాధాన్యం ఇచ్చేవారమని తెలిపాడు. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ ఘోరంగా ఓడిపోవడంతో ఆటగాళ్లపై కొన్ని ఆంక్షలను బోర్డు విధించింది. 45రోజులకుపైబడి ఉండే విదేశీ పర్యటనలో తమతో కుటుంబ సభ్యులతో గడిపేందుకు గాను కేవలం 2 వారాల వరకు మాత్రమే సమయం ఇచ్చింది. అదే పర్యటన 45 రోజుల లోపు ఉంటే తమ వెంట కుటుంబ సభ్యులను తీసుకు వెళ్లేందుకు అనుమతిని నిరాకరించింది. అలాగే ఆటగాళ్లకు ప్రైవేట్ భద్రత, డొమెస్టిక్ క్రికెట్ ఆడటం, లగేజీ విషయంలో కఠిన నిబంధనలు, అందరూ ఒకే బస్సులో ప్రయాణించడం , తదితర విషయాలపై ఆంక్షలను విధించింది. ఈ ఆంక్షల తర్వాత టీమ్ పనితీరు మెరుగుపడింది. తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని కూడా కైవసం చేసుకుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609